శ్రీమద్భగవద్గీత

ఉంచమ ముద్రణము: వెల రూ 4-0-0.
(ప్యాకింగు పోస్టేజి రూ 0-9-0)
సంస్కృతమూలము, శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు గారు వ్రాసిన తెలుగు టీకాతాత్పర్య విశేషార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది.
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7, తంబు శెట్టి వీధి — జి. టి. మదరాసు

ఆంధ్రపత్రిక

మెషినరీ

Record Engineering Works,
1st, Pathan Street, Bombay 4

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 9 SATURDAY 9th APRIL 1949 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

'నాయకత్రయ నివేదికను ఆంధ్రులు ఆమోదించిన వెంటనే

రాష్ట్రనిర్మాణం జరుగును'

రాష్ట్రపతి డా॥ పట్టాభి ప్రకటన

నూత్న రాజ్యాంగాన్ని అనుసరించి 1951 లో ఎన్నికలు జరిగే అవకాశం

బొంబాయి, ఏప్రిల్ 8 : 1949 ఆగస్టు మాస మధ్యమునకు నూతన రాజ్యాంగము కనుక పూర్తిగా ఆమోదింపబడినట్లయితే, దానిననుసరించి జరుగవలసిన ప్రథమ ఎన్నికలు 1951 సం॥ము ఫిబ్రవరి నాటికిగాని జరుగవు అని, కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశములో తెలియజేసిరి.

నాయకత్రయకమిటీ తమ నివేదికలో ఆంధ్ర కర్నాటక కేరళ మహారాష్ట్ర ఈ నాలుగు భాషారాష్ట్రముల నిర్మాణమునకు అంగీకరించిరని కాంగ్రెసు అధ్యక్షుడు తెలిపెను.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు మిగతా మూడు రాష్ట్రముల నిర్మాణమునకు ఉన్న చిక్కులు లేనందువల్ల ఆంధ్ర రాష్ట్రము ముందుగా నిర్మించుటకు వీలున్నదనీ, నాయకత్రయ కమిటీ నివేదికను ఆంధ్రులు ఆమోదించిన వెంటనే ఆంధ్రరాష్ట్రము నిర్మించుట జరుగును అని ఆయన తెలియజెప్పిరి.

స్థానిక సంస్థల ఆర్థికస్థితి విచారణ

10 మంది సభ్యులతో ప్రత్యేక సంఘ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 : స్థానికసంస్థల ఆర్థికస్థితిని సాకల్యముగ విచారించి ఆ స్థితిని వృద్ధిచేయుటకు మార్గములను సూచించుటకు భారతప్రభుత్వము ఆర్. కె. పటల్ అధ్యక్షుడుగా ఒక సంఘమును నియమించినది. ఈ సంఘములో మరి ఎనిమిదిమంది సభ్యులుగా నుందురు. రాబురామ్ మెహతా కార్యదర్శిగా నుందురు.

ఈ కమిటీవారు ఈ క్రింది విషయములను విచారించెదరు.

స్థానిక సంస్థలు నిర్వహింపవలసిన బాధ్యతలను సంతృప్తికరముగ నిర్వహించుటకు ఆ సంస్థలకు ప్రస్తుతము వస్తున్న ఆదాయము ...

ఆర్థికవిచారణ సంఘం

సర్ కృష్ణమాచారి అధ్యక్షతను నియమింపబడుట

సిరియా - ఇజ్రాయిల్ సంధిచర్చలు

యూదుచర్యలు కారణంగా జరక్క పోవచ్చు

అంతర్జాతీయ తగాదాల శాంతియుతపరిష్కారానికి ప్రత్యేక సంఘం

ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘ తీర్మానం

అల్బేనియా బల్గేరియాలు అకారణంగా తనపై దాడి జరుపుచున్నవని బాల్కన్‌కమిషన్‌కు గ్రీసు ఫిర్యాదు

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 7 : అంతర్జాతీయ తగాయిదాలను శాంతియుతంగా పరిష్కరించుటకు సమాధాన సంఘమును నియమించవలెనను ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘంలో భారత ప్రతినిధి బలపరచెను. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ సహకారము కూడ ప్రోత్సహింపబడవలెనని సూచించినది. ఈ ప్రతిపాదన సమితి ఆదర్శములకు దోహద మొసగుచున్నదనియు అందువల్లనే తాము దానిని బలపరచుటకు కారణమనియు భారతప్రతినిధి సర్దార్ హర్దిత్ సింగ్ మాలిక్ చెప్పెను.

ఈ విధమైన కమిటీ ఏర్పడిన భద్రతా మండలిని త్రోసి రాజనినట్లవునని సోవియటు రష్యా, జెకొస్లోవేకియా ... ప్రతినిధులు విమర్శించిరి. అసలు, ప్రతిపాదన, 4 ఓట్ల అనుకూలముతోనూ, 6 ప్రతికూల ఓట్లతోనూ అంగీకరింపబడినది.

సమితి కమిషనుకు గ్రీసు ఫిర్యాదు

... దాడి సల్పినవని, తగిన రక్షణ ఇవ్వవలెనని, ఐక్యరాజ్య సమితి బాల్కను కమిషనుకు గ్రీసు ప్రభుత్వము విజ్ఞప్తి చేసినది.









గ్రీసు అంతర్యుద్ధం

గ్రీకుప్రభుత్వానికి అపార జన నష్టం

"ఆస్ట్రేలియాకు ప్రతిక్రియ చేయాలి"




చైనాకమ్యూనిస్టులధోరణిలోమార్పు

పీపింగ్ సంభాషణల ఫలితం ఎలా ఉన్నా తమ సేనల యాంగ్సీనదిని దాటనివ్వాలని ప్రకటన





యుద్ధవిరమణసరిహద్దువిషయమై కాశ్మీర్ సంప్రతింపుల్లో ప్రతిష్టంభన

ఈ 16 న భారతదేశానికి అడ్మిరల్ నిమిట్జ్ రాక

పోరాటం విరమించి ఆయుధాలు విసర్జింపమని కరెన్‌లకు విజ్ఞప్తి







ఉత్తరబర్మాలో నాల్గుజిల్లాలలో సైనికశాసనం





సర్వసేనాని జనరల్ కరియప్ప

శ్రీనగర్‌లో అఖండ సన్మానం


శిక్కుల హక్కులపట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడదు



కేశవర్ధని



గంటల పంచాంగం

విరోధి సం॥ చైత్ర శు॥ ఏకాదశి
1949 సం॥ ఏప్రిల్ 9 శనివారం
శు. ఏకాదశి రా11.33 ఆశ్రే ప 9.42 వర్జ్యం రా 8.37 ల 10.4 వ.
శు॥ ద్వాదశి ఏప్రిల్ 10 ఆదివారం
ఆ॥ద్వాదశి రా8.21 మఘ ఉ 7.31 ... తె 4.59 వర్జ్యం ప 2.40 ల 4.6 వ.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ చైత్ర శు॥ ఏకాదశి
శనివారం

ట్రూమన్ హెచ్చరిక: సమితి కర్తవ్యం

ప్రపంచశాంతిని సంరక్షించుటకు అవసరమైన అణుబాంబును ప్రయోగించుటకు సందేహింపనని అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటన అట్టి యవసరమును కల్పించుటకే తోడ్పడును. అట్లాంటిక్ ఒడంబడిక 'తమపై యుద్ధప్రకటన' అని రష్యనులు భావించుచున్న సమయమున, అమెరికా అట్టి అపోహలకు, అనుమానములకు ఆస్కారము లేదని చెప్పుటకు బదులు ఉత్తర అట్లాంటిక్ రాజ్యములకు ఆయుధములు సరఫరా చేయుటకు పథకములను తయారుచేయుచుండెను. అట్టి పథకరచనలతో తృప్తిచెందక అమెరికా అధ్యక్షుడు "శాంతి సంరక్షణ"కు అణుబాంబును ప్రయోగింతునని బెదిరించుచుండెను.

హిరోషిమాపై అణుబాంబును ప్రయోగించి జపానును లొంగదీసినందుకె నాగరిక ప్రపంచమంతయు మిత్రరాజ్యచర్యను తీవ్రముగ ఖండించియుండెను. అణుశక్తిని ప్రజాభ్యుదయ కార్యములకు గాక, ప్రపంచ విధ్వంసనమునకు మాత్రమే వినియోగింతురను సామాన్యప్రజల సందేహము సత్యమగుచున్నది. నేడు అగ్రరాజ్యముల కేర్పడిన విభేదములకు మూలకారణము అణుబాంబే అని గ్రహించిన ట్రూమన్ ప్రకటన ఎట్టి ప్రమాదభరిత సంఘటనలకు దారితీయగలదో ఊహింపవచ్చును. రానున్న యుద్ధమున అమెరికా అణుబాంబును ప్రయోగించి, శాంతిని స్థాపింపదలచిన పశ్చిమ యూరపు సమాఖ్య, అట్లాంటిక్ రక్షణ ఒడంబడిక అన్నియు నిరర్థకమగును. మార్షల్ పథకము ననుసరించి యూరపు పునరుద్ధరణకు అమెరికా చేసిన సహాయమంతయు వ్యర్థము కాగలదు.

గత సంవత్సరము పారిస్‌లో సమావేశమైన ఐక్యరాజ్యసమితి "అగ్రరాజ్యములు తమ మధ్య ఏర్పడిన విభేదములను పరిష్కరించుకొనుటకు మనఃపూర్తిగ కృషి చేయవలెను." అని మెక్సికో ప్రతిపాదించిన తీర్మానమును ఏకగ్రీవముగ ఆమోదించి అంగీకరించినదైనను, అట్టి కృషి ఇంతవరకు జరిగియుండలేదు. స్టాలిన్ మాత్రము అమెరికా అధ్యక్షుడు రష్యాకు గాని, తూర్పు యూరపులో రష్యా ప్రాబల్యము క్రిందనున్న ఏ దేశమునకు గాని రాదలచిన [illegible] ప్రాంతమును [illegible] యుద్ధ [illegible] సంప్రదింపులు జరిపి "అట్లాంటిక్ ప్రణాళిక" ప్రకటనలాంటి ప్రకటనమును చేయుటకు సిద్ధముగ నున్నట్లు ప్రకటించెను.

యథార్థమునకు ఈ నాడు 'శాంతి' సోవియట్ రష్యాకు కంటె మరొక దేశమునకు ఎక్కువగ అవసరము లేదు. మరొక యుద్ధమునకు సోవియట్ రష్యాకంటె బ్రిటన్, అమెరికాలు ఎక్కువ సన్నద్ధమై యున్నవి. ఇట్టి పరిస్థితులలో అమెరికా అధ్యక్షుడు తన వద్దకు రావలెనని సోవియట్ ప్రధాని ప్రతిన్కకు పెనగులాడుటలో అర్థము లేదు. సోవియట్ రష్యా కలిసిరాకపోయినను వ్యవహారమును సాగించుటకు బ్రిటన్, అమెరికాలకు కీలుబొమ్మగనున్న ఐక్యరాజ్యసమితి సిద్ధముగనున్నది. ఇట్టి విధానము ఆత్మవినాశనకరమె అయినను, ఐక్యరాజ్యసమితి, అంతకంటె ప్రయోజనకరమైన విధానమును అనుసరింపగల స్థితిలో లేదు. కనుకనే ప్రాంతీయ రక్షణ ఒడంబడికలు అవసరమైనది. క్రమముగ అన్ని రాజ్యములకు సమితిలో విశ్వాసము సన్నగిలుచున్నది. ఫలితము గతదశాబ్దపు చరిత్ర పునరావృత్తమగుటయే.

అణుబాంబు ప్రయోగమును నిషేధింపవలెనని ఐక్యరాజ్యసమితి ఉపసంఘమునందు జరిగిన అనేక ప్రతిపాదనలు వీగిపోయెను. రాజీమార్గముగ పారిస్ సమావేశమునందు భారతప్రతినిధి ప్రతిపాదించిన సూచనలను ఉభయులు నిరాకరించిరి. తిరిగి మొన్నటిదినము న్యూయార్కులో సమావేశమైన సమితి రాజకీయ ఉపసంఘము అంతర్జాతీయ వివాదములను శాంతియుతముగ పరిష్కరించుటకు ఒక పరిష్కారసంఘమును స్థాపించుటకు నిశ్చయించెను.

ఇంతవరకు సమితి ఏర్పరచిన మధ్యవర్తి సంఘములు ఏ సమస్యను తృప్తికరముగ పరిష్కరింపలేకపోయెను. ప్రప్రథమముగ ఏర్పడిన బాల్కన్ కమిషను అసలు సమస్యను పరిష్కరింపలేకపోవుటేగాక, తన కార్యక్రమమునె నిర్వహింపజాలకపోయెను. గ్రీసు ఇపుడు ఆల్బేనియా, బల్గేరియాలు దండయాత్ర సాగించెనని బాల్కన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసెను. యూరపు పునర్నిర్మాణ ప్రారంభమగుటకు పూర్వమునుండియు, అమెరికా గ్రీసు టర్కీలకు సహాయము చేయుచుండెను. అయినను గ్రీసు ప్రభుత్వము గెరిల్లాలను జయించి దేశమున శాంతిని నెలకొల్పలేకుండెను. చైనా అంతర్యుద్ధమున క్యుమింటాంగ్ పక్షము దాదాపు దాసోహమన్నందున, గ్రీసులోనే ఇకమీదట అమెరికా, రష్యాలు తమ సైనికశక్తిని కేంద్రీకరింపవచ్చును. గ్రీసు ప్రభుత్వ నిర్ణయానపై సమితి తీసుకొను నిర్ణయము యుద్ధ ప్రజ్వలనకు దారితీయునో, ఆ ప్రాంతమున శాంతిస్థాపనకు తోడ్పడునో చూడవలసియున్నది.

అమెరికా అధ్యక్షుని ప్రకటన రానున్న సంఘటనలకు సూచకమే. మూడవ ప్రపంచ సంగ్రామము కనుచూపుమేరలోనె యున్నదని భావింపవలసియుండును. న్యూయార్కులో సమావేశమగుచున్న ఐక్యరాజ్యసమితి తన ప్రణాళిక ఉద్యమముల సాధనకు ఎంతవరకు విశ్వాసపాత్రముగ వ్యవహరింపగలదో స్పష్టము కావలసియున్నది. యుద్ధమో లేక ప్రపంచ శాంతియో ఈ సమావేశ నిర్ణయములపైనే ఆధారపడి యుండునని చెప్పవచ్చును.

"ప్రాధాన్యత పట్టణాల నుండి పల్లెలకు మారాలి"

బొంబాయిలో డా॥ పట్టాభి ఉద్ఘాటన

బొంబాయి, ఏప్రిల్ 7: "ప్రాధాన్యతా కేంద్రము పట్టణములు, నగరములనుంచి పల్లెలకు మారవలసియున్నది. పాశ్చాత్య నాగరికతను [illegible] మనము ప్రపంచ స్వాతంత్ర్యపు ప్రయోజనములను అవగాహించవలెనంటే గ్రామములను పునరుద్ధరించ వలెను." అని రాష్ట్రపతి డా॥ పట్టాభి సీతారామయ్యగారు నేడిక్కడ భారత రష్యా [illegible] సంఘ సమావేశంలో ప్రసంగించుచు చెప్పిరి.

ఆయన ఇంకా ఇట్లు అన్నారు. "ప్రస్తుతం విరివిగా ఉన్న రవాణా విధ్వంసకులు, ఆర్థికులు, తొలగింపుటకు ఎద్దు బండ్లను వాడే స్థైర్యం మనకున్నదా? ఇందుకొరకు దేశమందలి 7 లక్షల గ్రామములను కోస్తాలో ఏకీకరించే సామర్థ్యం మనకున్నదా? అనేదే ఇప్పుడు ప్రశ్న."

విద్యాభివృద్ధి సమస్యనుగూర్చి చెప్పుచు, "నూత్న రాజ్యాంగనుతో వయోజన ఓటింగు విధానం అమలులోకి రాగానే, గ్రామీణ ప్రజలు యథార్థ ప్రభువులవుతారని, అంతిమ అధికారం వారి చేతులలోనే ఉంటుందని మనం స్మరించుకోవలెను. దీనికై వారిని ముందుగా విద్యావంతులను చేయవలెను, అవసరమైతే ప్రతి ఉపాధ్యాయునికి మెట్రిక్ పరీక్ష నిచ్చిన ప్రతివానిని విద్యాభివృద్ధి కార్యక్రమములో ఉపయోగించుకొనుటకు మనం సిద్ధపడవలెను." అని డాక్టరుగారు అన్నారు.

పునర్నిర్మాణ కార్యక్రమమునకు అవసరంగా అగ్నిరగిలే అధికారుల రెడ్ టేపిజమ్, [illegible] నశింపజేయవలెనని కూడా ఆయన ఉద్ఘాటించిరి.

"ఆహారోత్పత్తులను పెంచవలెను"

ప్రొఫెసర్ యన్. జి. రంగా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రియల్ 8: "భారతదేశపు రైతువర్గాలన్నీ, తీవ్రంగా కృషి చేసి, ఆహారావసరంలో దేశాన్ని స్వయం సంపన్నంగా చేయాలి. విదేశీ చెలామణీలలో దేశానికి యేర్పడుతున్న యిబ్బందులను తీర్చటానికి రైతు సోదరులు కంకణ ధారులు కండి!" అని ప్రొఫెసర్ యన్. జి. రంగా భారతీయ కర్షకసంఘానికంతా ఒక విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ ప్రాంతంలోవున్న భావానా అనే గ్రామంలో, గ్రామీణ ప్రజాసంఘాల [illegible] వార్షిక సమావేశం జరుగుతోంది. ఆ సమావేశాని అధ్యక్షోపన్యాసం చేస్తూ రంగా ఇట్లా ప్రసంగించారు:

"తన స్వాధీనంలోవున్న భూమిఅంతటిలోనూ, శక్తివంచనలేకుండా, వీలైనంత ఆహారసంపదను ఉత్పత్తిచేయటం ప్రతి రైతూ పవిత్రమైన [illegible]గా పరిగణించాలి.

"కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ కూడా, ప్రభుత్వ నిర్వహణలో రైతులకు సరియైన ప్రాతినిధ్యముండాలి. రైతువర్గాలకు [illegible] ఒకటి రెండు మంత్రివర్గస్థానాలిస్తే చాలును. రైతు ప్రయోజనాలకు సుముఖంగా ప్రభుత్వ విధానమంతా సంపూర్ణంగా మారాలి. మంత్రివర్గాల మన [illegible] రైతులు గురించిన ఆలోచనలు పెంపొందాలి. అట్టి పరిణామాలను తీసుకురావటానికిగాను, నేను పార్లమెంటులో చేసియున్న ప్రతిపాదనలకు కొన్ని రూపంలో సాధించటానికి, త్వరలో దేశ నాయకులు అవసరమైన చర్యలు తీసుకోగలరని ఆశించుచున్నాను." అన్నారు.

ఆ సమావేశంలో అనేక తీర్మానాలు ఆమోదించబడినవి:

1. గ్రామగ్రామానా ఆహార సంఘాలు నెలకొల్పాలి.
2. రైతులు [illegible] వ్యాపారసర సంతా నడిపి ఉత్పత్తులను ప్రోత్సహించుటూ రైతుల సహకార సంఘాలు యేర్పడాలి.
3. [illegible] సరియైన ధరలు ఇప్పించే యేర్పాట్లు చేయాలి.
4. బంజరు భూములను పెంపు చేయుటానికి అవకాశాలు కల్పించాలి.
5. రైతు సంఘాలను సమర్థించాలి.
6. పన్నెండు సంవత్సరాలలోనూ, దేశం స్వయంసమృద్ధి [illegible]

ఐక్యరాజ్యసమితి సమావేశం

ఇటలీవలసల భవిష్యత్తు గురించి చర్చ

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 7: ఐక్యరాజ్యసమితి నేటి సమావేశంలో ఇటలీవలసల భవిష్యత్తునుగురించి చర్చజరిగింది. 1911 లో మిత్రరాజ్యాలు ఆక్రమించుకున్న ఇటాలియన్ సోమాలీలాండ్‌ను ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ ఆధ్వర్యంక్రింద ఇటలీ పరిపాలనకు ఒప్పగించవలెనని బ్రిటిష ప్రతినిధి సూచించెను. మునుపు ఆఫ్రికాలో ఇటలీవలసలుగావున్న ప్రాంతాలన్నిటినీ, ఎరిత్రియా మినహా, ఇటలీ నిర్వహణకే ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వంక్రింద ఇవ్వవలెనని ఫ్రెంచిప్రతినిధి సూచించెను.

ప్రస్తుతానికి ట్రిపోలిటానియా గురించి బ్రిటన్ ఎట్టి నిర్ణయమూ రాలేదని సమితి రాజకీయసంఘంలో బ్రిటిష్ ప్రతినిధి హెక్టర్ మెక్‌నీల్ చెప్పినాడు. అయితే అక్కడ పరిపాలనాధికారమును వినువ కోరుచున్నదని తెలిపెను. సిరెనైకాలో మతాధికారియైన సయిద్ ఇద్రాస్ ఎల్ సెన్యూసీని ఆ ప్రాంతమునకు అధిపతిగా నియమించవచ్చునని కూడా సూచించెను. బ్రిటిష్ నిర్వహణలో ఉంచదలచినట్లయితే బ్రిటన్ విధేయతతో నిర్వహింపగలదని చెప్పెను.

లిబియాలోని ఫెజాన్ ప్రాంతంపై ఫ్రెంచిప్రభుత్వం హక్కులు కోరినచో బ్రిటన్ బలపరచగలదని అతడు తెలిపెను.

ఎరిత్రియాలో ప్రస్తుతం చేర్చబడినప్పటికే, ఎథియోపియాకు [illegible] భాగమైన ప్రాంతాలను ఎథియోపియాకు ఇవ్వవలెనని కూడా బ్రిటిష ప్రతినిధి చెప్పెను. అచ్చట వర్తమానమున్న ముస్లిం జనాధిక్యత గల ప్రాంతంగురించి ఇంకా బ్రిటన్ ఎట్టి నిర్ణయం చెయ్యలేదు.

యుద్ధానికిపూర్వం ఇటలీ వలసలుగా ఉన్న ప్రాంతాలన్నిటినీ ధర్మకర్తృత్వం క్రింద నిర్వహించుటకు ఇటలీ ఇప్పటికే సుసంగతి పొందిందని ఫ్రెంచి ప్రతినిధి చెప్పెను. ఎథియోపియామాత్రం ప్రజలు కోరురీతిని భవిష్యత్తు రాజ్యాంగము నిర్ణయింపబడవలెను.

సర్ జఫ్రుల్లా ప్రశ్నలు

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 7: ఐక్యరాజ్య రాజకీయసంఘంలో నేడు ఇటాలియన్ వలసలపై చర్చలు ప్రారంభించడు. పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లా ఖాన్ ఇటలీ [illegible] వలసరాజ్యముల అభివృద్ధికి ఏమాత్రమైన తోడుపడినదా యని 5 ప్రశ్నలలో సవాల్ చేసెను.

ఐక్యరాజ్యసమితి చర్చలలో నేడు మొదటిసారిగా, ఇటాలియన్ ప్రతినిధి గనుకడు పాల్గొనెను. అతడు ఇటాలియన్ తూర్పు ఆఫ్రికాకు మాజీ వైస్‌ గవర్నరు-జనరల్ సినార్ సెరుల్లి అను వతడు.

జఫ్రుల్లాఖాను అడిగిన ప్రశ్నలివి:—

(1) యుద్ధపూర్వము ఈ వలసలలోని ప్రజలకు స్వపరిపాలనాశక్తి ఏమాత్రము లభించెను? (2) వారి స్వపరిపాలనాశక్తిని పెంపొందించుటకు ఇటాలియనులు ఏమి చేసి కలుగజేసిరి? (3) వారి విద్యాబుద్ధులు ఎట్లున్నవి? (4) పరిపాలనలో ఎట్టి అభివృద్ధి సాధింపబడినది? దానితో ప్రజల కెట్టి సంబంధము లిక్వబడినది? (5) ఇటాలియనులకున్న, వలస ప్రజలకున్న, ఎట్టి విభజన విధానము అవలంబింపబడినది?

అమెరికన్ ప్రతిపాదనపై సమావేశములోని [illegible] ఇటాలియన్ ప్రతినిధి సినార్ సెరుల్లి, సర్ జఫ్రుల్లా [illegible] తనెప్పుడు యేమీ చెప్పజాలనని మాత్రము అన్నాడు.

అప్పుడు అమెరికన్ ప్రతినిధిపూర్వపు ఇటాలియన్ వలసఅయిన సైరినాయికాను బ్రిటిష్ ధర్మకర్తృత్వమునకు ఇటాలియన్ సోమాలీలాండును ఇటలీ ధర్మకర్తృత్వమునకు అప్పగింపవలెనని, ఎరిత్రియాలోని మస్సావారేవు, అస్మారానగరములతోసహా [illegible] భాగమునంతటి ఎథియోపియాలో సమైక్యం చేయవలెనని సూచించెను. లిబియాను అచటి ప్రజల క్షేమవృద్ధ్యాపే గాక ప్రపంచ శాంతిసుస్థిరగాకూడ ఐక్యరాజ్య ధర్మకర్తృత్వముక్రింద ఉంచవలసి యున్నదనెను, ఎరిత్రియా పశ్చిమ భాగమునకు వేరు మరొక పరిష్కార మార్గము నాలోచించవలసి యున్నదనియు అమెరికన్ ప్రతినిధి ఫోస్టర్ డల్లెస్ అన్నాడు.

కేంద్రరాష్ట్ర శాసన సభలలో సభ్యత్వం

చెన్నపట్నం, ఏప్రిల్ 7: రాష్ట్ర శాసనసభలలోను కేంద్ర శాసనసభలోను కూడ సభ్యులుగ ఉన్న వారిని కేంద్ర శాసనసభ్యత్వము వదులుకొనవలెనని, [illegible] తెలియుచున్నది.

హైదరాబాద్‌లో కార్మిక తగాదాలు

ప్రభుత్వ మధ్యవర్తిత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 7: కోహినూరు ఫ్యాక్టరీ గత రెండున్నర నెలల నుండి మూసివేయబడి యుండుటచేత, అందులో పనిచేయుచున్న కార్మికులకు జీవనభృతికొరకు అలజడిపడుచున్నారు. కార్మికులు సైనాయింపుసమ్మెచేసి కొలుములలో నిప్పు చల్లార్చివేసినారని మానేజిమెంటువారు ఆరోపించుచున్నారు. కొలుములలో నిప్పు వయ్యనీకుండా తమను మానేజిమెంటువారె ఆపినారని కార్మికులు చెప్పుచున్నారు. ఏప్రిల్ నాటికి కొత్త కొలిమి ఏర్పాటుచేయుట అగునని, అందుచే ఏప్రిల్ 1నుండి ఫ్యాక్టరీ తిరిగి పని ప్రారంభించునని మానేజిమెంటు వాగ్దానం చేసినట్లు చెప్పుచున్నారు. కాని కొత్త కొలిమి ఏర్పాటు చేయటం అయినప్పటికీ, కార్మిక యూనియన్ తను నూతన వేతనాలను అంగీకరించి, ఒక సంవత్సరం వరకు సమ్మెలు చెయ్యమని హామీ యివ్వనిదే, మానేజిమెంటు పని ప్రారంభించుటకు అంగీకరించనట్లు కనుపించుచున్నది. జీతాల విషయాన్ని గురించి మధ్యవర్తి సంఘం విచారించుచున్నది కాబట్టి, అందులో తాము యిప్పుడు జోక్యం చేసుకోజాలమని కార్మిక నాయకులు చెప్పుచున్నారు. ఈలోగా పూర్వపు వేతనాల మీద ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభింపవలెనని వారు కోరుచున్నారు. దీనికి మానేజిమెంటువారు అసమ్మతి తెలియజేసినారట. ఈ సందర్భంలో భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు హరిశ్చంద్ర హెడా హైదరాబాదు ప్రధానసివిల్ పరిపాలనాధికారి బాకలే, కార్మిక మంత్రి జైన్‌యార్ జంగ్ బహదూర్‌గార్లనుదర్శించగా, ఫ్యాక్టరీ తిరిగి పని చేయుటకు తాము చేయగలదంతా చేయగలమని చెప్పినారట. టాక్ గ్లాసు ఫ్యాక్టరీలో కూడ తగాదా బయలుదేరింది. ఇక్కడ పాతకొలిమి పాడైపోవుటతో దాదాపు 800 మంది కార్మికులకు ఒకనెల 15 రోజులు ఉద్యోగం లేకుండాపోయింది. ఇటువంటి పరిస్థితి సంభవించే పక్షంలో కార్మికులకు పూర్తి వేతనం ఒసంగబడునని మానేజిమెంటు లోగడ చెప్పియుండెను. కాని మానేజిమెంటు యీ కాలంలో కార్మికులకు సగం వేతనం మాత్రమే యిస్తామని కార్మికులకు మార్చి 7న తెలియజేసింది. దీర్ఘచర్చల అనంతరం, కార్మికమంత్రి జైన్ యార్ జంగ్ యీ విషయాన్ని సాంగోపాంగంగా విచారించి చేయు నిర్ణయానికి ఉభయులు ఆమోదించవలెనని అంగీకరించబడింది. తగాదాకు రెండో కారణం, కొన్ని నెలల క్రిందట డిస్మిస్ చేయబడిన కార్మికయూనియన్ కార్యదర్శులు వెంకటేశ్, శ్రీకర్ అను యిద్దరిని తిరిగి పనిలోకి తీసుకొనుటకు మానేజిమెంటు నిరాకరించిందట.

ఈలోగా స్థానిక కార్మికులకు బయట కార్మికులకు ఏప్రిల్ 4 రాత్రి కొట్లాట జరిగింది. ఈ బయటి కార్మికులలో ఎక్కువమంది ముస్లింలే. వీరికి మానేజిమెంటు ప్రోత్సాహం, మద్దతు ఉన్నదట. కొట్లాటలో దాదాపు 25 మందికి గాయపడిరి. దీనితో ఏప్రిల్ 5, 6 తేదీలందు ఫ్యాక్టరీ మూసివేయబడెను. నేడు శ్రీరామనవమి. పూర్వం శ్రీరామనవమి సెలవు యివ్వకుండా ఉన్నప్పటికీ యీసారి మాత్రం సెలవు యివ్వబడింది. ఫ్యాక్టరీ తిరిగి రేపు పని ప్రారంభించునని భావించబడుతోంది.

హరిజన బాలురకు విద్యా సౌకర్యం

ఆముదాలవలస, ఏప్రిల్ 6: స్థానిక గాంధీ దీనబంధు ఆశ్రమంలో యీ సంవత్సరం 10 మంది హరిజన బాలురకు భోజన, వస్త్ర, పుస్తకాలు, స్కూలు జీతము యిచ్చి చదివించే ఏర్పాటు చేయబడింది. స్థానిక హయ్యర్ ఎలిమెంటరి పాఠశాలలో 4వ తరగతినుండి 8వ తరగతి వరకున్నది. హరిజన, యానాది, ఎరుకల, లంబాడీ, చెంచు, కోయల బాలురకు యిందులో ప్రవేశమున్నది. కోరవలచిన బాలురు మే నెల 30 లోగా ఆశ్రమ మేనేజరుకు దరఖాస్తులు పంపవలెను. కిందటి సంవత్సరం 13 మంది బాలురకు అన్ని సౌకర్యములతో చదువు చెప్పించబడినది. ఈ సంవత్సరం 10 మంది బాలురను హాస్టలుగా చేర్పించుటకు నిశ్చయింపబడినది. అని ఆశ్రమ మేనేజరు వ్రాసిరి.

భారతదేశంలోని అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: 'భారతదేశంలో నిప్పుపెట్టెలు తయారుచేస్తున్న ఫ్యాక్టరీలు 165 వరకూ వున్నాయి. నిప్పుపెట్టెల విషయంలో భారతదేశం స్వయంసమృద్ధంగా వున్నది' అని పరిశ్రమలమంత్రి [illegible]

కామన్వెల్తు భవిష్యత్తుపై దృఢవిశ్వాసం

ఏంథొనీ ఈడెన్ ప్రకటన

లండన్, ఏప్రిల్ 7. బ్రిటిష కామన్సు సభలోని ప్రతిపక్ష ఉపనాయకుడను ఏంథొనీ ఈడెన్, తాను ఇటీవల ప్రపంచ సంచారం చేసి తిరిగి వచ్చిన తరువాత కామన్వెల్తు భవిష్యత్తుపై విశ్వాసం వృద్ధి చెందినట్లు నేడు ఒక ఉపన్యాస సందర్భంలో ప్రకటించెను.

"నా సంచార ఫలితంగా నాకు మానవ జాతిపై విశ్వాసం బలపడినది. కామన్వెల్తు రాజ్యాలు ఒకదాని కొకటి సహాయం చేసికొనుచు, ప్రపంచ రాజ్యాలకు దారి చూపగలవనికూడా నాకు విశ్వాసం కలిగింది.

బ్రిటిష కామన్వెల్తులో ఏదో ఒక రూపంలో స్నేహ బాంధవ్యములను నిలబెట్టుటలో ఇండియా పాకిస్థానాలు ఆభిలషించుచున్నట్లు నాకు తెలిసి నేను ఉత్సాహ పూరితుడనైతిని.

ఈ స్నేహ బాంధవ్యం ఏరూపంలో ఉండవలెనా యన్నది పెద్ద చిక్కు. అయితే ఇండియా పాకిస్థానలలో ఎంత సన్నిహితత్వముంటే మనమంత సంతోషింపగలము.

ప్రాంతీయపు ఒడంబడికలు అమూల్యమైనవి. లిప్పరి సరియైనవి. అయితే అవి మన సమస్యలకు ఏకైక పరిష్కారం కాజాలవు. అందుకు ఎన్నో రకాల మార్గములను అన్వేషింపవలెను. ఇండియా, పాకిస్థానలు కూడా మనతో ఉంటే మన కార్యము, మనహోదా మరింత ఉదాత్తము కాగలదు." అని ఈడెన్ అనెను.

"కామన్వెల్తు దేశములను అప్పుడప్పుడు సందర్శించుట అత్యంతావశ్యకము. అయితే ఇట్టి సంచారములు రాజకీయ స్థాయిలోనే గాక, మిగతా స్థాయిలలో గూడ జరుగవలెను. బ్రిటనుకు, మరొక అనిదేశమునకూ మధ్యమాత్రమే గాక ఒక అనిదేశమునకూ మరొక అనిదేశమునకు మధ్య జరుగవలెను." అని ఈడెన్ చెప్పెను. నేటి ఈడెన్ ఉపన్యాసము ఆయన లండనుకు తిరిగి వచ్చిన అనంతరం ఇచ్చిన మొదటి బహిరంగ ఉపన్యాసం.

బీహారు జమీందారీ బిల్లు

గవర్నరు జనరలు సూచించిన సవరణలు

పాట్నా, ఏప్రిల్ 6: బీహార్ జమీందారీ రద్దుబిల్లుకు ఇండియా ప్రభుత్వము వారు కొన్ని సవరణలు సూచించిరి. సాలుకు 5 వేలకంటె తక్కువ ఆదాయము కల జమీందారీలను ప్రభుత్వమువారు 3సంవత్సరములు [illegible] గానిమికొనవలెనని, 5 వేల రూపాయల ఆదాయమునకు మించిన జమీందారీలను వశపరుచు కొన్న సిఫారసు దానికి రొక్కరూపంగా పరిహారం ఇవ్వవలెనని వారు సూచించిరి.

బిల్లును తిరుగగొట్టుచు భారత గవర్నరు జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు వ్రాసిన ఉత్తరమును నేడు బీహార్ అసెంబ్లీలో చదివిరి.

గనులు, అడవులును వశపరచుకొను సందర్భమున మరికొన్ని మార్పులుగూడ సూచింపబడినవి.

ఈ సవరణలను బీహారు అసెంబ్లీవారు ఏప్రిల్ 18 తేదీన విచారింతురు.

అంతర్జాతీయ ద్రవ్యనిధిలో ఇండియా వాటా

వాషింగ్టన్, ఏప్రిల్ 6: అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి డాలర్లను సంపాదించుటకు ఇండియాకు మరికొంతకాలమువరకు వీలు ఉండదని తెలియుచున్నది. మార్చి నెలలో ఇండియా తన వాటాయందలి 7% లక్షల డాలర్లను తీసుకొన్నది. ఇక ఇండియా పేర 20 వేల డాలర్లుమాత్రమే మిగిలి యున్నదట. అసలు ద్రవ్యనిధిలో ఇండియాకు ఇవ్వబడిన వాటా 10 కోట్ల డాలర్లు.

వచ్చే సంవత్సరం ఇండియాకు ఇంకొంచెం డాలరు మారకము నిచ్చుటకు అవకాశము లున్నవో లేవో చూచుటకు నిధి డైరెక్టరు [illegible] ఇండియాతో సంప్రదించుచున్నారు. ఇప్పటికి పై నిధి నుండి ఇండియాకు మరొక 10 కోట్ల డాలర్లు లభించును.

ఉద్యోగవార్తలు

మదరాసు, ఏప్రిల్ 7: [illegible] శ్రీ [illegible] రంగస్వామి శ్రీ [illegible] అసిస్టెంటు [illegible] నియమించబడెను.

శ్రీ [illegible] ఇండియా ప్రభుత్వ [illegible] నియమింపబడెను.

[illegible]

మింద్జెంటీ వ్యవహారం విచారించుటకు

ఐక్యరాజ్యసమితి ఆమోదం

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 8: హంగరీ ప్రభుత్వం కార్డినల్ మింద్జెంటీని, బల్గేరియా ప్రభుత్వం 15 మంది ప్రొటెస్టెంటు [illegible] ఐక్యరాజ్యసమితి సాధారణ సంఘం [illegible] ఆమోదించింది. [illegible]

[illegible]

ఇటలీ-భారతదేశ వర్తకము

[illegible]

సింగర్ మిషన్ కంపెనీ కార్మిక తగువు

మదరాసు, ఏప్రిల్ 7: సింగర్ కుట్టు యంత్రముల కంపెనీ [illegible]

[illegible] 1946, 47 [illegible]

ప్రధాన పరిశ్రమలను జాతీయం చేయాలి

యూరప్‌లోని భారతీయ విద్యార్థి సంఘాల తీర్మానం

విస్లేజె, ఏప్రియల్ 7: బ్రిటన్, యూరప్ ఖండములలో నున్న భారతీయ విద్యార్థి సంఘాల ఫెడరేషన్ వారు, 'భారతదేశపు ప్రధాన పరిశ్రమల నన్నిటినీ, వెంటనే జాతీయం చేయాలి' అని ఫెడరేషన్ వార్షిక సమావేశంలో ఈ రోజు ఇక్కడ తీర్మానించారు.

...విశేష సేట్ల పాలలో వున్న భూస్వామిక వర్గ వైభవాన్ని తక్షణం నిర్మూలించి వేయటానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలి.

'కంట్రోళ్లను తీవ్రతరంగా అమలు జరిపి జీవితావసర పదార్థాలు ప్రజల కందరికీ అందుబాటులో వుండేలాగు, సరియైన పంపకం జరిగేలా చూడాలి.

లాభాల పంపకం సరిసమానంగా జరిగే లాగు మాసి, ద్రవ్యోల్బణ పరిస్థితిని ముఖాముఖి యెదుర్కోవాలి.

దుర్భరమైన జీవిత పరిస్థితులను ఎదుర్కోటానికి విద్యార్థులు యువకులూ, సంఘటితులైన కార్మిక కర్షకులూ నెరపుతున్న ఉద్యమాలకు సంపూర్ణ సానుభూతిని అందజేస్తున్నాం. ధనిక వర్గాలనూ పారిశ్రామిక వర్గాలనూ తృప్తిపరచటానికి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి తీవ్రమైన అసమ్మతి తెలుపుతున్నాం.' ఈ మొదలైన తీర్మానాలు చాలా ఆమోదించారు.

తూర్పు ఆఫ్రికా ప్రతినిధి కుమార్ ఫెడరేషన్ కార్యవర్గం తరఫున తీర్మానాలు ప్రతిపాదించారు. దక్షిణ భారత ప్రతినిధి ఆర్. వి. రావ్ బలపరచారు.

'దేశంలోని ప్రజాభాషా భాష్యాన్ని ఛిన్నాభిన్నంగా చీలుస్తూ, కమ్యూనిస్టులూ, దౌర్జన్యవాదులూ మొదలైన వర్గాలవారు నెరపుతున్న జాతీయ వ్యతిరేక చర్యలకు ఈ సభవారు తీవ్రమైన అసమ్మతి తెలుపుతున్నారు.

'న్యాయస్థానమునందు విచారింపబడే హక్కు మానవజాతి ప్రాథమికమైన హక్కు. అలాంటి ప్రాథమిక హక్కులకు కూడా అవకాశమివ్వకుండా, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ధర్మవ్యతిరేక విధానాలను అవలంబించుటపట్ల ఈ సభవారు యెంతో ఆందోళన చెందుతున్నారు. నిర్బంధంలో వుంచబడిన అందరినీ న్యాయస్థానం ముందుకు తీసుకు రావాలి.

'సర్వతంత్ర స్వతంత్ర్యమైన ప్రజా ప్రభుత్వముగా పెంపొందుటకు భారతదేశమునకు సంపూర్ణమైన హక్కు కలదు. అట్టి స్థితిని సాధించుటకుగాను భారతదేశము కామన్వెల్తునుండి వెంటనే విడిపోవలెను. ఇతర విదేశాధికారములను వేటినీ దేశమునందు జోక్యము కల్పించుకోనకుండా పరిరక్షింపవలెను.

'వలస దేశముల ప్రజలు నెరపుతున్న స్వాతంత్ర్యోద్యమాలపట్ల సంపూర్ణ సానుభూతి తెలియజేస్తున్నాం. ఇండొనీషియా, మలయా, వియట్నాముల నుంచి సామ్రాజ్యవాదులు తమ సేనలను వెంటనే ఉపసంహరించాలని హెచ్చరిస్తున్నాం. విస్పష్టమైన దురాక్రమణ దురాశలతో, అట్లాంటిక్, పసిఫిక్ ఇత్యాది ఒడంబడికలు సాగుతున్నయ్. స్వాతంత్ర్య సంపాదనకోసం దక్షిణ ఆసియా ప్రజలు నెరపుతున్న ఉద్యమాలపైన దెబ్బతీయటానికి ప్రతి దురాక్రమణవాదీ భారతదేశాన్ని సైనిక స్థావరంగా ఉపయోగించాలని చూస్తాడు. అందుచేత అట్లాంటి ప్రాంతీయ ఒడంబడికల్లో భారతప్రభుత్వం కలవటం గాని, వాటికి ఆమోదించటం గాని జరుగకూడదు.

'భారతప్రభుత్వం ప్రస్తుతం అమలు జరుపుతున్న విదేశాంగవిధానాన్ని ఆమోదించుతూ, ప్రపంచకూటములు రెంటిలో దేనితోకూడా ముడిపెట్టుకోటం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నాం'.

చైనా కమ్యూనిస్టుల ధోరణిలో మార్పు

1వ పేజి తరువాయి

జ్యవాద దేశములతో చేసికొనిన ఒప్పందములను రద్దుచేయవలెను. నూతన రాజ్యాంగమును రద్దుచేయవలెను. యుద్ధనేరస్థుల విచారణ అభివృద్ధి నిరోధకులను ప్రభుత్వమునుండి తొలగించవలెను. ప్రభుత్వ సైన్యము వశపరచవలెను. భూసంస్కరణ, అభివృద్ధి నిరోధకులను మినహాయించి, అన్నివర్గములతో కూడిన కొన్సిలును ఏర్పాటుచేయుట. సంకల్పిత ఆరంభమును నిప్పటికు ఆరంభమైన దినముగాక వేరుగా నిర్ణయించవలెను.

చైనాప్రధాని చర్చలు

కాంటన్, ఏప్రిల్ 7: చైనాప్రధాని హోఇంగ్ చిన్, నన్యా రాయబారి ఎస్. వి. గోస్చిన్, ప్రభుత్వమునకు కమ్యూనిస్టులకు నడుచుచున్న రాయబారముల నుంచి ప్రధాని విశేష రాయబారులకిచ్చిన వివరముల చర్చించిరని ఇక్కడి రాజకీయ వర్గములు తెలిపిరి.

పబ్లిక్ కంపెనీల డివిడెండ్లు పరిమితం చేస్తూ ప్రభుత్వ బిల్లు: పార్లమెంటు ఆమోదం

భారత నౌకా చట్ట సవరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: పబ్లిక్ కంపెనీల డివిడెండ్లను పరిమితిచేయుచూ ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన బిల్లును పార్లమెంటు ఎట్టి సవరణ లేకుండగనే ఆమోదించినది. అధిక చలామణిని అరికట్టుటే బిల్లు ఉద్దేశమని మత్తాయిగారు తెలిపిరి. దాని నిబంధనలు 1950 డిశంబరు 15 వరకే అమలునందుండునని చెప్పిరి. మార్చి వరకే ఉండవలెనని సెలెక్టు కమిటీ సూచించెను. కొన్ని కంపెనీలు 60% కన్న తక్కువగా డివిడెండ్లను ఇవ్వ వీలులేదు. అలాంటి కంపెనీలు బిల్లు నిర్ణయించుచున్న పరిమితిని దాటవలసి యుంటుంది. కాని అవి ప్రైవేటు కంపెనీలు అవుటచేత బిల్లు నిబంధన వారికి వర్తించదనిరి. డివిడెండ్లను ఈ విధంగా పరిమితి చేయుటవల్ల మధ్యరకాలవారు దెబ్బ తిందురని శ్రీ కులకర్ గారు బిల్లును ప్రతికూలముగ మాట్లాడిరి. కరీముద్దీన్ గారు బిల్లును పొగడిరి. టి. టి. కృష్ణమాచారి గారు బిల్లును బలపరచిరి. మధ్యతరగతివారు దెబ్బతిందురను గోల వారిది కాక ఇతరులు లేవతీసినదనిరి. ధరలు అప్పుడే పడిపోవుచున్నవి. నిరుద్యోగ లక్షణములు కనుపడుచున్నవి. అయినప్పటికీ, మైకరును గురించిన పరిస్థితి తృప్తికరంగా లేదు. బిల్లువలన అధిక చలామణి నిరోధింపబడునా లేదా అని జాగ్రత్తగ చూడవలెనని చెప్పిరి. అధిక చలామణిని బిల్లు అరికట్టలేదని నసీరుద్దీన్ గారనిరి. మధ్యతరగతివారు దెబ్బ తినుట న్యాయమనీ, గత సం|| లో వాటాదారులు పెద్ద లాభములు పొందిరనుట నిజముకాదనిరి. లాభములను నిర్ణయించుటలో కంపెనీల వయస్సునుకూడ పరిగణించవలెననిరి.

డా|| మత్తాయిగారు సమాధానమిస్తూ, సెలెక్టుకమిటీ అన్ని విమర్శలను పరిశీలించి సంస్కరించినదనీ, తాను సవరణ దేనినీ, ఆమోదించననీ చెప్పినమీదట సవరణలేమీ లేకుండా బిల్లు ఆమోదింపబడెను.

నౌకాచట్టసవరణ

1894 సం|| నౌకాచట్టమును సవరించుచూ వాణిజ్యమంత్రి కె. సి. నియోగి బిల్లును ప్రతిపాదించగా ఆమోదింపబడెను. భారతదేశమునకు సమగ్రమైన నౌకా చట్టము లేదని బ్రిటిషు చట్టముమీదనే ముఖ్యంగా ఆధారపడియుండవలసి వచ్చినదనీ వాణిజ్యమంత్రి బిల్లును ప్రతిపాదించుచూ చెప్పెను. అందుకని చట్టమునంతను సమగ్రంగా దిద్ది తయారు చేయుటకు ఒక ఉద్యోగిని నియమించితిమనీ ఆతను తయారుచేసిన చట్టము ఆమోదము కొరకు పార్లమెంటుకు సమర్పింపబడునని తెలిపెను. ఆ ఉద్యోగి తన ముసాయిదాను తయారుచేయుటకు ఏడాది వ్యవధి కావలసియుండునని తెలిపెను. నౌకల పతాక స్వరూపము ఇంకా నిర్ణయము కాలేదని ఆయా అధికారులను సంప్రతించి నిర్ణయించుటకు కొంతకాలం పట్టుననీ, ప్రస్తుతానికి బ్రిటిషు జండాతోపాటు జాతీయ జండాను కూడ కట్టుచున్నామని చెప్పిరి. స్వాతంత్ర్యము వచ్చి 18 మాసములైనా ఇంకా నౌకలకు సొంతజండాలు తయారు చేయక పోవటం శోచనీయమనీ, భారతదేశ హార్బరులోకి వచ్చేటపుడు ప్రతి విదేశ నౌక భారత నౌకాచట్టము ననుసరించి మన జాతీయజండాను కట్టునట్లు చూడవలెనని ఆర్. కె. సిధ్వాగారనిరి. బొంబాయి హార్బరుకు వచ్చినపుడు కొన్ని విదేశ నౌకలు భారత జాతీయజండాను కడుచున్నవనియు, కొందరు మాత్రము ఇంకా యూనియన్‌జాక్‌నే కడుచున్నవనియు సిధ్వాగారు తెలిపిరి.

బ్రిటిషు పౌరులు అనగా, సంస్థానాధిపతులు, వారి పౌరులు అని ఇంకా బిల్లులో, నిర్వచింపబడుటము అనుచితమని లక్ష్మీనారాయణ సాహూగారనిరి. నౌకాచట్టము పూర్తిగా సవరింపబడువరకు ఇది తప్పదని వాణిజ్యమంత్రి నియోగిగారనిరి.

ఢిల్లీ రాష్ట్రములో రోడ్లపై రవాణాను భారతప్రభుత్వము నిర్వహించే నిమిత్తము ఒక సంస్థను నిర్మించుటకు సంతానము గారు బిల్లును ప్రతిపాదించిరి. ఢిల్లీ నుండి, గ్వాలియరుకు రవాణా సౌకర్యములు ఈ మధ్యనే కేంద్రప్రభుత్వ వశమైనవి. ఢిల్లీ రాష్ట్రములో రవాణా నిర్వహణను, అది సక్రమముగా సమన్వయముగా నడచుటకు ఒక సంస్థను ఏర్పాటుచేయుటకు ఈ బిల్లు తలపెట్టినది.

సంస్థాన సమాఖ్యల రాజ్యాంగములు

న్యూఢిల్లీలో ప్రధానమైన సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: భారతదేశమందలి వివిధ సంస్థానసమాఖ్యల రాజప్రముఖులు, ప్రధానులు నేడు సంస్థానశాఖా ప్రతినిధులను కలిసికొని, సమాఖ్యలరాజ్యాంగములను మొత్త భారత రాజ్యాంగములో అంతర్భాగముగా చేయుట వాంఛనీయమా కాదా అని చర్చించిరి.

క్రొత్తగా ఇటీవలే ఏర్పడిన విశాల రాజస్థాన్ నిబంధన ప్రణాళికలో, అసమాఖ్య రాజ్యాంగము అమలులోనికి వచ్చువరకు సమాఖ్య పరిపాలన విషయములన్నీ కేంద్ర ప్రభుత్వాధికారము క్రింద ఉండునని ఒక నిబంధన చేర్చబడినది. ఈ మాదిరి నిబంధన తక్కిన సమాఖ్యలకు లేదు. ఇప్పుడు అదే నిబంధనను తక్కిన సమాఖ్యలకుకూడ వర్తింప జేయుటకై నేటి సమావేశములో చర్చ జరిగినది. సమాఖ్యల రాజ్యాంగము లమలులోనికి వచ్చులోపున ఆయా రాజ్యాంగ పరిషత్తులే శాసనసభలుగా కూడ వ్యవహరింపవలె నను విషయంకూడ చర్చితమయ్యెను.

సంస్థాన సేనల విషయం

రాజప్రముఖులు నేడు సంస్థానశాఖ, రక్షణశాఖ ప్రతినిధులనుకూడ కలిసికొని సమాఖ్యలలోని సంస్థానాల సేనలను పునర్నిర్మించు విషయమై కూడ చర్చించి, ఒక సమాధానమునకు వచ్చిరి. ఈ విషయమై వివరములు, తరువాత భారత ప్రభుత్వ ప్రతినిధులు, సమాఖ్య ప్రతినిధులు సమావేశ మైనప్పుడుగా చర్చించెదరు.

మరొక సమావేశములో రాజప్రముఖులు, వివిధ సంస్థానాధీశ్వరులు పాల్గొని మహారాజుల హక్కులు, మర్యాదలు మున్నగు వాని విషయమై చర్చించి ఒక నిర్ణయమునకు వచ్చిరి.

రాజపుత్రస్థాన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

జైపూర్, ఏప్రిల్ 7: విశాల రాజపుత్రస్థాన మంత్రివర్గం నేడు మధ్యాహ్నం 2 గంటలకు ప్రమాణ స్వీకారం చేసింది. మంత్రులు ప్రేమనారాయణ మథుర్ (ఉదయపూర్) సిద్ధరాజ్ దాదా (జైపూర్) బుధిలాల్ భయ్యా (ఉదయపూర్) రఘువీర దయాళ్ గోయల్ (బికనీర్) గార్లకు రాజప్రముఖులు జయపూరు మహారాజాగారు ప్రమాణ పత్రములిచ్చిరి. రాజస్థాన మంత్రులుగా నున్నవారు రాజపుత్రస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు, న్యాయాధికారుల సమక్షమున ప్రమాణ స్వీకారము జరిగినది. వెంటనే మంత్రివర్గము సమావేశమైనది. ఇకముందు రాజపుత్రస్థాన ప్రభుత్వం ఎదుర్కొనవలసిన సమస్యలు దుష్కరమై వున్నవని ప్రధాని పండిట్ హీరాలాల్ శాస్త్రిగారు ఒక ప్రకటనలో అన్నారు.

న్యూస్ ప్రింట్ ధరలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: న్యూస్ ప్రింట్ చిల్లరఅమ్మకమునకు నిర్ణయింపబడిన గరిష్ఠ ధరలను తగ్గించువిషయమై ప్రభుత్వం ఆలోచించుచున్నదని, సరఫరాల శాఖామంత్రి డా|| శ్యామప్రసాద ముఖర్జీగారు నేడు పార్లమెంటులో ప్రశ్నలకాలమున చెప్పిరి. ప్రపంచంలోని అన్ని మార్కెట్లలో న్యూస్‌ప్రింట్ ధరలు న్యూయార్కు ధరలపై ఆధారపడియున్నవి. అవి టన్నుకు 28 పౌనులు. కనడానుంచీ, న్యూఫౌండ్ లాండ్ నుంచీ తెచ్చుకొనుచున్న సరుకు కంట్రాక్టుధర 44 పౌనులు. స్కాండినేవియానుంచీ, ఇతర యూరప్ కేంద్రాల నుంచీ తెచ్చుకొను సరుకు ధరలు 50 నుంచి 60 పౌనులవరకూ ఉన్నది. తత్ఫలితంగా మనదేశములో రెండువిధముల గరిష్ఠధరలు నిర్ణయించబడినవి. యూరప్‌నుంచి వచ్చు న్యూస్‌ప్రింటుకు పౌను ఏడున్నర అణాలు అమెరికానుంచి వచ్చుదానికి పౌను ఆరు అణాలు నిర్ణయించబడినవి. భారతదేశ న్యూస్‌ప్రింట్‌లో మూడింట రెండు వంతులు యూరపునుంచే తెచ్చుకోవలసి రావడంవల్ల గరిష్ఠధరలు నిర్ణయించడంలో న్యూయార్కు ధర ప్రకారం నిర్ణయించడానికి వీలులేకపోయిందని ముఖర్జీగారు చెప్పిరి.

ప్రభువుల సభకు మౌంట్‌బాటన్ సతి విన్నపము

లండన్, ఏప్రిల్ 7: తన తాతగారు వీలునామా ప్రకారం తనకువచ్చిన 14 లక్షల పౌనుల మొత్తము వినియోగములో తనకు ఎక్కువ అధికార ముండవలెనని మౌంట్‌బాటెన్ సతి పెట్టుకొన్న విజ్ఞప్తిని ప్రభువులసభ కమిటీ ఆమోదించినది. ఆ మొత్తములోనుండి వినియోగించుట గాని, దానిమీద అప్పుచేయుట గాని లేకుండా యుండెన్లు. ప్రభువులసభ కమిటీ ఆమోదించిన బిల్లు సభ ఆమోదించిన ఆ నిబంధనలు తొలగును.

భారత నౌకాదళాభివృద్ధి

బ్రిటన్‌తో మరికొన్ని యుద్ధనావలను కొనే విషయమై ఆలోచన

నౌకాదళ సర్వసేనాని వైస్ అడ్మిరల్ పారీ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: "నేను ఒకటి రెండు రోజుల్లో బ్రిటనుకు వెళుతున్నాను. ఈదిగువ విషయాలను గురించి అక్కడి నౌకాధికారులతో చర్చించి వస్తాను," అని భారత నౌకాదళాల సర్వసేనాని వైస్‌అడ్మిరల్ పారీ, ఈరోజు ఒకపత్రికా విలేఖరుల గోష్టిలో తెలియజేశారు.

ఆయన భోగట్టా చేయబోతున్న వివరాలు:—

(1) క్రొత్త నౌకలనూ, నౌకా విమానాలనూ సేకరించటానికి గల అవకాశాలు

(2) భారత నౌకాభివృద్ధికి గల సావకాశలను విచారించుట.

(3) హైడ్రోగ్రాఫిక్ శాఖను (అయా సముద్రాల లోతుపాతుల వివరాలు సేకరించే సంస్థ) స్థాపించే యత్నం.

(4) రేవుల అభివృద్ధి ప్రణాళిక.

(5) నౌకాయుద్ధ సంపత్తి వగైరా.

(6) జూనియర్ తరగతి నౌకాధికారులకు బ్రిటన్‌లో శిక్షణీయ గల సావకాశాలు.

"ఇంత అల్పకాలంలోనే మన నౌకాబలం యీమాత్రం అభివృద్ధికి రాగలగటం ముదావహం. నౌకాధికారశాఖ లన్నిటిలోనూ, సమగ్రమైన విభజనాసంస్కారం జరిగింది. ఆయా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వర్తించటానికి, ప్రత్యేక శాఖలూ ప్రత్యేక సిబ్బందీ యేర్పడ్డది. సిబ్బంది, వస్తుచయం, పరిపాలన, నౌకావిమానాలు—ఈ నాలుగుశాఖల క్రిందనా కార్యాలయం విభజించాం. ఒక్కొక్క శాఖకు ఒక్కొక్క ప్రధానాధికారి వుంటాడు. ఈ నాలుగు శాఖలనూ సమన్వయంచేసే బాధ్యత ఉపసేనానిమీద వుంటుంది. నౌకా నిర్వహణలు, నౌకా చర్యలు, నౌకా వార్తలు, సిగ్నల్సు—ఈ శాఖలన్నీ సరాసరి ఆయా శాఖల డైరెక్టర్ల క్రింద ఉపసేనాని అజమాయిషీ క్రింద నిర్వహింపబడుతూ వుంటై.

బ్రిటన్‌నద్దనుంచి ఖరీదు చేయబడ్డ 'డెల్హీ'యుద్ధ మూడూ, వసంతఋతువు అనంతరం భారతదేశానికి తిరిగివస్తయ్. ఈ లోపుగా ఆ నౌకలఅధికారులూ, వాటిలోని నౌకా సిబ్బందీ, ఇంగ్లండులోనూ మధ్యధరా సముద్ర నౌకా శాఖలోనూ శిక్షణ పొందుతారు.

నౌకా శాఖలోకి, ఏటేటా 600 మంది, క్రొత్త అభ్యర్థులు వస్తున్నారు. కొచ్చిన్, జామ్‌నగర్, మైసూరు ప్రాంతాలలో క్రొత్త శిక్షణ తరగతులు నెలకొల్పుతున్నాం.

శిక్షణ పొందుతున్న వారినిమన క్రూయిజర్‌లో, ఈ వేసవిలో, జాంజిబార్, దార్—ఎస్ సలాం, మొంబాసా, ఏడెన్ మొదలైన ప్రాంతాలకు అనుభవం నిమిత్తం పంపుతున్నాం.

నౌకా విమాన శాఖలోకూడా సమగ్రమైన యేర్పాట్లు జరుగుతున్నయ్. 10 మంది దళాధిపతులను శిక్షణ నిమిత్తం విదేశాలకు ఈ సంవత్సరం పంపాం. దేశముయొక్క ఆర్థిక పరిస్థితిమీద పెద్ద బరువు మోపకుండా వీలైనంత అభివృద్ధి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాం.

భారతదేశం మంచి కీలకస్థానంలో ఉంది. హిందూమహాసముద్రం యొక్క ఆధిపత్యం క్రిందికి పోయినా, వాటి పలుకుబడి దేశంమీద చాలా వుంటుంది. ఈ కారణంగా భారతదేశం నౌకాబలాన్ని ఇతోధికంగా అభివృద్ధిచేసుకు తీరాలిసి వుంటుంది. ఆహారధాన్యాలూ, నూనెలు వగైరా ఇతరదేశాలనుంచి రావలసిన అవసరం కూడ వుంటం చేత తప్పనిసరి నౌకాశాఖను బలయుతం చేసుకు తీరాలి. బొంబాయిరేవు అలా వుండగా విశాఖపట్నం రేవుకూడా ప్రధాన నౌకాకేంద్రంగా తయారుకావటానికి కావలసినన్ని సాధకాలు లున్నయ్ అన్నారు.

భారత ప్రభుత్వ ఆహార శాఖా సలహాదారు

బోయిడ్‌ఆర్ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: ప్రపంచ ఆహార, వ్యవసాయ విషయక సంస్థకు డైరెక్టర్‌గా ఉన్న లార్డ్ బోయిడ్‌ఆర్‌ను భారత ప్రభుత్వం మనదేశంలో ఆహారోత్పత్తి వృద్ధికిగాను సలహా ఇచ్చుటకు సలహాదారుగా నియమించింది.

బోయిడ్‌ఆర్ ఏప్రిల్‌మాస మధ్యంలో రాగలరు. ఈసమాచారమును ఆహారశాఖా మంత్రి జైరాందాస్ దౌలత్‌రాంగారు నేడు పార్లమెంటులో కృష్ణమాచారిగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ తెలిపిరి.

ప్రపంచంలోని గోధుమల మార్కెట్‌లో గోధుమ గిరాకీ కొద్దిగా తగ్గినమాట నిజమేనని దౌలత్‌రాంగారు చెప్పిరి. గోధుమ కొనుటకై అమెరికా ఆస్ట్రేలియా మొదలగు దేశాలతో భారతదేశం చేసుకున్న ఒడంబడిక ప్రకారం 1952 ఆగస్టు తరువాత గోధుమ ధర మణుగు రు. 5-7-0 కంటె తగ్గే పక్షంలో మనదేశం ఆదేశాల నుంచి పదిలక్షల టన్నుల గోధుమ కొనుటకే నిర్బంధం ఉంది. అప్పటిదాకా కొనవలసివస్తే నిలవచెయ్యగలరని చెప్పారు. గోధుమ కొనుబడి మాదిరిగానే బియ్యం కొనుబడి బియ్యం పండించే దేశాల్తో ఒడంబడిక చేసుకోవాలని భారతప్రభుత్వం తలపెట్టలేదని కూడా తెలిపారు.

ఖాన్‌అబ్దుల్ ఘనీఖాన్ విడుదల

అనారోగ్యస్థితికారణంగా

పెషావర్, ఏప్రిల్ 8: హరిపూర్ (హజారాజిల్లా) సెంట్రల్ జైలులో అనారోగ్యస్థితిలో ఉన్న ఖాన్ అబ్దుల్ ఘనీఖాన్ నిన్న రెండు నెలల వ్యవధితో విడిచి పెట్టబడెను. ఈయన ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్ కుమారుడు.

ఇంతవరకూ 31 మంది రాజకీయ ఖైదీలను సరిహద్దు రాష్ట్రప్రభుత్వం విడిచిపెట్టెను.

గఫార్‌ఖాన్ కనిష్ఠ పుత్రుడు ఖాన్ అబ్దుల్ వాలీఖాన్ ఇదివరకే పెరోల్‌పై విడిచి పెట్టబడెను.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

రౌండ్ టేబిల్ సభ జరుపుటకు మార్గాన్వేషణ

డర్బన్, ఏప్రిల్ 7: విభేదము లన్నిటిని తొలగించుకొనుటకు ఒక రౌండు టేబిల్ సభ జరుపుటకు మార్గము లరయవలెనని ఇండియా, పాకిస్థాన్, ద.ఆఫ్రికా ప్రధానులను కోరదద. ఆఫ్రికా భారత సంస్థ కార్యవర్గమువారు నిశ్చయించిరి. కామన్‌వెల్తు సంబంధముల సభకు ఈ మూడు దేశముల ప్రధానులు వత్తురుగనుక, ఈ అవకాశమును వారు పురస్కరించుకొని, రౌండు టేబిలు సభ జరుపవలెనని కార్యవర్గమువారు తెలిపిరి.

ఈసభకుమార్గము చక్కజేయుటకు లండనుకు వెళ్లి వారుముగ్గురితో కూడిన ఒక రాయబారవర్గమును నియమించిరి. వారు వెళ్లుటకు సౌకర్యములు కల్పించవలెనని ద.ఆఫ్రికా దేశాంగశాఖామంత్రి దాంగిస్‌కు జరూరువిజ్ఞప్తులు గావించిరి.

ఐక్యరాజ్యసమితి జనరల్ ఎసెంబ్లీ సమావేశములో ద. ఆఫ్రికాపై భారతదేశము చేసినఫిర్యాదు, మూడేండ్లనుండి సభవారియెదుటనున్న ఫిర్యాదు చర్చకు వచ్చునని భావించుచున్నారు.

కోవూరులో హరికథా కాలక్షేపం

కోవూరు, ఏప్రిల్ 8: శ్రీ విరాట్పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి సంపూర్ణ జీవితచరిత్ర కాలజ్ఞానముతో సహా హరికథా రూపంగా, నర్సారావుపేట తాలూకా గన్నవరం వాస్తవ్యులు శ్రీ చెన్నుపాటి పాపారాయుడు చౌదరీ గారిచే నెల్లూరు జిల్లా కోవూరు గ్రామంలో వీరభద్రస్వామి ఆలయమందు 12 దినములనుండి హరికథా కాలక్షేపం జరుగుచున్నది. యీనెల 10న బ్రహ్మోత్సవం జరుగును.

విద్వాన్ బండ్ల సుబ్రహ్మణ్య కవిగారికి సన్మానం

వేటపాలెం, ఏప్రిల్ 6: ఈ పట్టణ వాస్తవ్యులు విద్వాన్ శ్రీ బండ్ల సుబ్రహ్మణ్య కవిగారికి యీ నెల 8వ తేదీ సాయంకాలం స్వామి శివశంకర శాస్త్రి గారి అధ్యక్షతను సన్మానం చేయబడును. కవిబ్రహ్మ ఏటుకూరి వెంకట నర్సయ్య అభినవగద్యతిక్కన కొండదిన బాలకృష్ణయ్య, పండిత కర్ణవీర నాగేశ్వర రావు గార్లు ప్రసంగించెదరు.

పట్టాభిగారి ప్రకటన

1వ పేజి తరువాయి

పరిస్థితులను పురస్కరించుకొని, పరిపాలనా విధానము పునర్నిర్మితము కావలెనని భారత ప్రభుత్వమునకు సూచించిరి. అయితే వారు రాష్ట్రముల నిర్మాణము భాషాసిద్ధాంతము ననుసరించిగాక, ఆర్థిక, పరిపాలనా సౌకర్యములననుసరించి జరుగవలెనని సూచించిరి. ఒకభాషను మాట్లాడువారినందరిని మూటగట్టి ఒక రాష్ట్రముగా ఏర్పాటు చేయవలెనని ఎవరునూ చెప్పలేదు. అధికసంఖ్యాక ప్రజలు కనుక, రాష్ట్రము కావలెనన్నవాని నిగమనించవలెనని నాయకత్రయ నివేదిక చెప్పినది. అందువల్ల రాష్ట్రనిర్మాణ ప్రతిపాదనను చేబట్టినది అని చెప్పిరి.

మహారాష్ట్ర రాష్ట్ర నిర్మాణమును గురించి ముచ్చటించుచూ, ఇంగ్లండులో Isle of Man నున్నటువంటి కీలకస్థానమునే బొంబాయి భారతదేశములో నున్నదనియూ, అందుకని బొంబాయి భారతదేశమున కంటకు చెందవలెనని చెప్పిరి. కేంద్ర పరిపాలన క్రిందకు రాగల ఈ పట్టణ పరిపాలనా విధానము ఎలాగుండవలెననునది తర్వాత ఆలోచించవలెను గాని ఇప్పుడు చెప్పుటకు వీలులేదు. ఆంధ్రులు మద్రాసులో ఉన్నట్లు గాక బొంబాయిలో మహారాష్ట్రులు అధిక సంఖ్యగా ఉన్నారు. వారు బొంబాయి పరిపాలనా విధానమును దిద్దగల స్థితిలో నున్నారు. కాబట్టి దానివల్ల మహారాష్ట్రులు ఒక రాష్ట్రం అడిగితే వారికి రెండు రాష్ట్రములు సంక్రమించగలవు. మహావిదర్భ అని ప్రత్యేక రాష్ట్రం కావలెనని విదర్భ నాగపూరు లందలి మహారాష్ట్రులు అడిగియుండిరి. కాబట్టి వారంతకూ ఒక మహారాష్ట్రములో చేరదగలేక రెండు రాష్ట్రములు కావలెననెదరో వారూ ఇతర మహారాష్ట్ర ప్రాంతములవారు చేరి నిర్ణయించవలెను.

ఉత్తరదేశస్థులకు దక్షిణదేశ స్థితిగతులు తెలియవు. వారా విషయములను గురించి మాట్లాడుటకు అర్హతలేదు. వింధ్యకు దక్షిణమునయున్న ప్రదేశము బహుభాషా ప్రాంతము లవుటచేత, శాసన సభలు, భాషాగోల తప్ప ఒకరు మాట్లాడినది మరొకరికి అర్థముకాదు. అందువల్ల ప్రస్తుత స్థితి సాగుటకు వీలులేదు. అందుకని, నాయకత్రయ కమిటీ భాషారాష్ట్ర నిర్మాణమునకు అంగీకరించినది. అయితే, సరిహద్దుప్రాంతములకు సంబంధించిన సున్నితమైన సమస్యల విషయమై తగాదాలేవదీయక, నిర్దిష్టంగా ఉన్నను, నిర్వివాదంగానున్న ప్రదేశములలో రాష్ట్రములను ఏర్పరుచుకొనవలెననివారలు పెట్టినవి. ఆంధ్రుల విషయంలో మద్రాసు నుసరించిన సూక్ష్ములు తరువాత పరిష్కారం చేసికొనవచ్చును."

ఇండియాచట్టము 290 వసెక్షను రాష్ట్రములకు రాష్ట్రములను కలుపుటకు లేక కొన్ని జిల్లాలను రాష్ట్రములతో కలుపుటకు ఉద్దేశించినారనీ, నూతన రాజ్యాంగము ఆంధ్రరాష్ట్రములను-సంస్థానములను కలుపుటకు అవకాశమున్నదనీ, చెప్పిరి. గత జాన్యువరిలో ఇండియా చట్టమునకు చేసినసవరణను పురస్కరించుకొని జిల్లాలను సంస్థానములందు చేర్చుకొనవచ్చును. కేరళ కర్నాటక రాష్ట్రముల సమస్య తేలుటకు మైసూరు ట్రావన్‌కూరు కొచిన్ సంస్థానాధీశుల సమస్య తేలవలసి యున్నదనిరి.

రాజ్యాంగపరిషత్తు కనుక ఇదివరకు నిర్ణయం ప్రకారం మే 16 న సమావేశమైనట్లయితే ఆగస్టు 15 నకు రాజ్యాంగము ఆమోదించవచ్చునని అనుకొనుచున్నాము. రాజ్యాంగము పూర్తిఅయిన వెంటనే దాని నిబంధనలు అమలుపరచవచ్చును. ఎన్నికలు జరుగకముందే రిపబ్లికు అధ్యక్షుని ఎన్నుకొనవచ్చునని ముసాయిదాలోనే యున్నది. ఒకసారి అధ్యక్షుని ఎన్నికకు భాగము ఆమోదింపబడినవెంటనే ఆభాగము అమలుజరుగవచ్చును. రాజ్యాంగ ఆమోదమునకు, దానిని అమలుజరుపుటకు మధ్య అత్యంత రము లేమీ యుండవు. ఓటర్ల జాబితా ముద్రణజరిగి ఒక సంవత్సరంలోని యోజక వర్గాలు సిద్ధమవుతాయని నా నమ్మకం. ప్రజలు దాని పరిమాణాన్ని గ్రహించవలెను. అవిభాజ్య భారతదేశంలో 39 కోట్ల జనాభాయందు 3½ కోట్లమందే ఓటర్లు, నూతనరాజ్యాంగంక్రింద 30 కోట్ల జనాభాయందు 17 కోట్లమంది ఓటర్లుంటారు. 1919, 1935 సం||ముల చట్టముల ఆమోదమునకు, నాటి ననుసరించి జరిగిన ఎన్నికలకుగల వ్యవధిని గమనించిన, నూతనరాజ్యాంగ ఆమోదమునకు, దానిననుసరించి జరుగవలసిన ఎన్నికలకు అంతేవ్యవధి కావలసిన దెప్పలేదు. నియోజకవర్గములను నియమించవలసి యున్నది. ఇప్పుడు 320 మంది సభ్యులుంటే అప్పుడు ఎగువసభకు దిగువసభకు 750 మంది యుంటారు. అదే విధంగా రాష్ట్రములలో విస్తరణ జరుగుతుంది. పదిలక్షలమందికి ఒక ప్రతినిధి ఉండును. మద్రాసు శాసనసభలో 200 మంది సభ్యులుంటారు. 200 కంటె ఎక్కువమంది ఉండకూడదని నిర్ణయించబట్టి కాని జనాభానుబట్టి సంయుక్త రాష్ట్రములకు ఇంకా ఎక్కువమంది యుండవలసి వచ్చును. ప్రతి నియోజక వర్గంలోనూ, ఓటర్ల సంఖ్యను ఎత్తవలెను. ఇదంతా చేయటానికి సం|| న్నర పడుతుంది. నూతన రాజ్యాంగము ఆమోదింపబడిన తరువాతనే ఈ పని జరుగవలెను. ఓటర్ల జాబితా ఏజాడికంటె పాతది కాకూడదు. కాబట్టి రాజ్యాంగము కనుక 1949 సం|| లో ఆమోదింపబడినట్లయితే 1951 ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగునని అనుకోటం సమంజసము. అంతకన్నముందు జరుగుటకు వీలుకాదు. అదయినా ఈ లోపున అనుకున్నవన్నీ ఏ ప్రమాదం అవాంతరం లేకుండా జరిగితేను. అని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పెను. ఆంధ్ర రాష్ట్రము ఎప్పుడు రాగలదని ప్రశ్నించగా భారత ప్రభుత్వము అనుసరించ దలచిన కార్య విధానముపై ఆధారపడి యుండగలదనిరి.

అట్లాంటిక్ రాజ్యాలకు మిలిటరీ సహాయం

వేరే ధనమును కోరుటకు ట్రూమన్ నిశ్చయం

వాషింగ్టన్, ఏప్రిల్ 8: ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలకు మిలిటరీ సహాయమును నిచ్చుటకై వేరే ప్రత్యేకంగా ధనమును కేటాయించవలెనని తాను అమెరికన్ శాసన సభలను కోరుచున్నాననీ, అంతేగాని ఇదివరకే బడ్జెట్‌లో రక్షణ శాఖ నిమిత్తమై కోరబడిన ధనమును ఈ మిలిటరీ సహాయం కోసం ఖర్చు పెట్టదలచలేదనీ అధ్యక్షుడు ట్రూమన్ గతరాత్రి పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించెను.

అట్లాంటిక్ ఒడంబడికపై 12 రాజ్యముల సంతకములు జరిగినవి. ఆ దేశముల ఆమోదం మాత్రం ఇక మిగిలియున్నది. కనుక ట్రూమన్ ప్రభుత్వము పశ్చిమ యూరప్ రాజ్యాలకు మిలిటరీ సహాయము చేయు ప్రయత్నములను చురుకుగా చేయుచున్నది.

ఒడంబడిక ననుసరించి తమకు మిలిటరీ సహాయ మొనర్చవలసినదని పశ్చిమయూరప్ రాజ్యాలు అయిదూ అమెరికాను అర్థించినవనీ, దీనికి అమెరికన్ ప్రత్యుత్తరం నేడు పంపబడుననీ నమ్మకంగా తెలియుచున్నది.

ఒడంబడికపై బ్రిటన్ తరఫున సంతకం చేసిన ఎర్నెస్టు బెవిన్ నేడు స్వదేశోన్ముఖుడై వెళ్ళుచున్నాడు.

ఢిల్లీలో రాష్ట్ర ప్రధానుల సమావేశం

అన్ని విషయాలపైన ఏకగ్రీవాంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: సర్దార్ పటేల్ భవనములో నేటి ఉదయం రాష్ట్ర ప్రధానుల సమావేశమై ఆదివాసులకు, ఇతర ఆటవిక జాతులకు సంబంధించిన సమస్యలను గూర్చి చర్చలు జరిపిరి.

పశ్చిమ బెంగాల్, బీహారు, సి. పి., అస్సాము, ఒరిస్సా ప్రధానులు పాల్గొన్న ఈ సమావేశమునకు సర్దార్ పటేల్ అధ్యక్షత వహించెను. అన్ని అంశములపైన ఏకగ్రీవ నిర్ణయములు జరిగెననీ, ముఖ్యంగా ఆటవిక జాతుల పరిస్థితుల నభివృద్ధిచేయుటకు రాష్ట్రప్రభుత్వములు తలపెట్టిన పథకముల నమలుచేయు విషయమై ఏకగ్రీవంగా నిర్ణయం జరిగెననీ, సమావేశానంతరం ఒక ప్రకటనలో తెలియజేయబడెను.

ఆటవిక జాతుల సమస్యపై రేపొక సంయుక్త ప్రకటన వెల్వడునని తెలియుచున్నది.

రెండు రోజులపాటు జరుగవలసిన సమావేశంలో నేటిది మొదటి భాగం మాత్రమే.

కళాకేంద్రం నాటకాలు

కళాకేంద్రంవారి రాజమహేంద్రవరమున 9 తేదీనుంచి 15 తేదీవరకు ప్రతిరోజు సాయంకాలం 6 గ. ఎస్టేట్ మ్యూజియం థియేటరులో నాటకాలు ప్రదర్శించబడును. తొలిరోజున పిఠాపురం మహారాజావారి అధ్యక్షతను పేదపిల్ల అనునాటకము, పాలకొల్లు సంస్కార కళాసమితివారు ప్రదర్శింతురు. 10 తేది సరోజనుని భరత నాట్యం, నేటి నటుడు అనునాటకం, 11 తేది గుడివాడ జ్యోతి నాట్యమండలి వారి పరితాపము, 12 తేది బాపట్ల జాతీయ కళామందిరము వారు "విశ్వంభెళ్ళి" 13 తేది ఏలూరు అమెచూర్సు పరూధిని, 14 తేది నెల్లూరువారు ఇదాప్రపంచం, ఆఖరురోజున స్థానంవారు చంద్రగుప్త నాటకములను ప్రదర్శింతురు. ఇందువచ్చు డబ్బు కళామందిరం నిర్మాణానికి ఉపయోగింతురు.

Have you tried Weetabix

[illegible]

రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారికి సన్మానం

తాళ్లపాకవారి ఉత్సవ సందర్భమున

తిరుపతి, ఏప్రిల్ 6: "మన సంగీత రాల క్రమం సంకీర్తన వ్యాపించుటకు తెలుగు కొనిఉంచారని 500 సం॥ల క్రిందటి తెలుగు వారి కృషి. [illegible] ఇటువంటి విషయముగా సంగీత విద్యాంసులు [illegible] ప్రాచీన రాగాలను, వాద్యకళలోనున్న రాగాలను [illegible] సినిమా సంగీతం క్రింద జంగుచున్నవి, వాటినన్ని" అని శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు, నిన్న సాయంకాలం [illegible] లో వారి సన్మానార్థం జరిగిన సభయందు ఉపన్యసిస్తూ తెలిపిరి. ఎం. ఎం. వెంకటాచారిగారు [illegible] నారికని, పిడేలు వాయించిన [illegible] గోపాలకృష్ణ, మృదంగం వాయించిన నారాయణస్వామినాయుడు గారికి కానుకలు సమర్పించిరి.

సభ జరుగుటకు ముందు సుమారు రెండు గంటలు శ్రీ రా. అనంతకృష్ణ శర్మగారు [illegible]

[illegible]

తాళ్లపాకవారి మంగాపుర దేవాలయం

[illegible]

గాంధినిధి వసూళ్లు

[illegible]

సైకిలు ప్రమాదం

[illegible]

ప్రజా శాంతి రక్షణ చట్టం: ఉపేక్షన్యాలు

హైకోర్టులో హేబియస్ కార్పస్ దరఖాస్తులు

చెన్నపట్నం, ఏప్రిల్ 6: మదరాసు ప్రజాశాంతి రక్షణ చట్టం క్రింద నిర్బంధములుగా నుంచే శ్రీ యస్. వెంకటస్వామి, వి. ఏ. వెంకటేశ్వర్లు [illegible] హైకోర్టులో దాఖలైన హేబియస్ కార్పస్ దరఖాస్తులను న్యా. పి. సత్యనారాయణరావు, న్యా. ఏ. వి. విశ్వనాథశాస్త్రిగారు [illegible] తీర్పులో తెలిపిరి.

హైదరాబాదు కమ్యూనిస్టుల అరెస్టు

చెన్నపట్నం, ఏప్రిల్ 6: [illegible]

హత్యకేసు

[illegible]

బర్మా నుండి బియ్యం

[illegible]

బియ్యం దాచిన నేరం

[illegible]

మంత్రి పదవికై విన్నపం

[illegible]

వ్యవసాయ వాణిజ్యసంఘం

[illegible]

ఎం. ఎల్. ఎ. లకు అధికారం

[illegible]

వాన

[illegible]

సిమెంటు సప్లయి అనుమతులు

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:-

రాష్ట్రంలో సిమెంటు మదరాసులో పోర్టులోను కోయంబత్తూరులో నొకరు ఆనధికారి సిమెంటు కంట్రోలరులను నియమించి, వారిద్వారా సిమెంటు పంపకం జరుగుచున్నది. అధికారిక అనుమతి పత్రం లేనిదే ఎవరు కొనరాదు, విక్రయించరాదు. సిమెంటు నిలవచేయుచున్న [illegible] నెల నాటి కోటాలో 30% వంతు [illegible] విక్రయించవచ్చును. ఒకరికి 10 బస్తాలకుమించి యివ్వరాదు. [illegible] 30% వంతు [illegible] విక్రయానికి అనుమతించవచ్చును. అది 20 బస్తాలకుమించి ఏ ఒకరికి యివ్వరాదు. [illegible] గ్రామ పునరుద్ధరణ కార్యాలకు [illegible] పనికివచ్చును.

సిమెంటు రావలసిన వారంతా జిల్లా కలెక్టరుల ద్వారా ఆనధికారి కంట్రోలరుకు దరఖాస్తు పెట్టుకోవాలి. విద్యాసంస్థలు విద్యాశాఖ డైరెక్టరు ద్వారా దరఖాస్తు పంపాలి.

విదేశాలనుండివచ్చే సిమెంటు, దేశీయ సిమెంటు వ్యాపారం చేసేవారిద్వారా కాక యితరులద్వారా విక్రయించబడును. అది 10 బస్తాలవరకు [illegible] కొనవచ్చు. ఇది సినిమా కట్టడాలకు [illegible]

[illegible]

డైరెక్టరేట్ ఆఫ్ రీసెటిల్మెంట్ అండ్ ఎంప్లాయ్‌మెంట్.
మదరాసు.

ఎక్సు సర్వీసుమెన్‌కు తర్ఫీదు

ఎక్సు - సర్వీస్ మెన్ అందరు [illegible] సాంకేతిక, వృత్తి సంబంధమైనగాని ట్రెయినింగు [illegible] చేయుటకు, ఇంతవరకు అట్టి తర్ఫీదు [illegible] పొందక పోయియున్న [illegible] సాంకేతిక, వృత్తి సంబంధమైనగాని, అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగు సెంటర్లలో తర్ఫీదు పొందవలెనని యున్నచో, 30-4-49 లోగా సమీపమునగల ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి దరఖాస్తులు పంపవలసినదిగా కోరబడుచున్నారు. అట్టి ట్రెయినింగు సెంటర్లకు సదరు తేదీ తరువాతి చేయు దరఖాస్తులు తీసికొనబడవు.

CP/273

ఎప్పుడు?

మీరు ఆహారధాన్యములలో స్వయం సమృద్ధముగా నుండగలరు. . .

మన భూములలో ఎకరము ఫలసాయము రెండింతలు మూడింతలు హెచ్చినప్పుడే.

FACT'S FERTILISERS

అమ్మోనియం సల్ఫేట్

సూపర్ ఫాస్ఫేట్

పంట ఫలసాయమును అనేకరెట్లు హెచ్చించును.

ఫెర్టిలైజర్సు అండ్ కెమికల్సు ట్రావెన్కూర్ లిమిటెడ్, ఎల్లూరు - ఆల్వాయి.

(ట్రావెన్కూరు స్టేటులో స్థాపించబడినది. సభ్యులకు నియమిత బాధ్యత)

మేనేజింగ్ ఏజంట్లు:

శేషశాయి బ్రదర్సు (ట్రావెన్కూర్) లిమిటెడ్.

తిరువనంతపురం.

FACT

అదిగెవార్ట్ ఫిల్మ్ అయితే అది మంచిది

Gevaert

[illegible]

Allied Photographics Limited బొంబాయి - కలకత్తా - మద్రాసు.

దీ ఇండియన్ బ్యాంకు లిమిటెడ్, మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	...	రు. 1,00,00,000
చందావేసిన మూలధనము	...	రు. 72,00,000
పిలువబడి చెల్లించబడిన మూలధనము		రు. 53,00,000
రిజర్వుఫండ్	...	రు. 62,00,000

మా హెడ్ ఆఫీసులోను, మద్రాస్ రాష్ట్రములోని బ్రాంచీలలోను 3 మొదలు 5 మాసాలవరకు రు. 10,000/-ల వరకు పై మొత్తాలకు ఈ క్రింది వడ్డీరేట్లకు ఇప్పుడు సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును.

3 మాసాలకు సం॥నకు 2¼% చొప్పున

4,5 మాసాలకు సం॥నకు 2½% చొప్పున

అట్టి డిపాజిట్లు 1949 సం॥రం సెప్టెంబరు 30 తేది తర్వాత నిలువయుంచబడవు.

(బోర్డువారి అనుమతిని) యస్. గోపాల అయ్యర్, సెక్రటరి.

అంగవైకల్యమును పోగొట్టుటకు మాయ అవయవాలు (Artificial Limbs)

[illegible]

బిడ్డల సున్నితమైన చర్మమునకు ఎక్కువ రక్షణ కావలయును

[illegible] (Cuticura Soap) [illegible]

క్యూటికూరా సబ్బు

10 ఆఖరు వారము

క్రౌన్ టాకీస్ (మద్రాసు)

సకుటుంబసమేతముగా తప్పక చూడవలసిన చిత్రం

ఎం. కే. టి. భాగవతార్ నటించిన

రాజముక్తి

ఇపుడు జయప్రదంగా నడుస్తున్నది.

రోజు 3 ఆటలు

పనిచేయుటకు, పాడుపరితనమునకు, మన్నికకు అత్యంత అపూర్వమైనది.

INTERNATIONAL

INTERNATIONAL Trucks

డీలర్లు

[illegible]

COUNTRYWIDE SERVICE FOR SPARE PARTS, MAINTENANCE AND REPAIRS.

Built in India by THE PENINSULAR MOTOR CORPORATION LIMITED.

CALCUTTA BOMBAY

'ఇండొనీసియా సమస్య డచ్చివారి మెడకు గుదిబండ'

హాలెండు శాసనసభాధ్యక్షుని ప్రకటన

ఆమ్‌స్టర్‌డాం, ఏప్రిల్ 7: "ఇండొనీసియా సమస్య డచ్చి ప్రజల పాలిటికీ, డచ్చి కార్మికపక్షం పాలిటికీ ఒక పెద్ద గుదిబండగా పరిణమించి క్రుంగదీస్తున్నది", అని ప్రొఫెసర్ పి. క్రానెన్‌బర్గ్ ఇక్కడ నేటినుంచి జరుగుతున్న డచ్చి కార్మికపక్ష సమావేశంలో ప్రారంభోపన్యాసం యిస్తూ చెప్పాడు.

ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది. ప్రొఫెసర్ క్రానెన్‌బర్గ్ డచ్చి దిగువ శాసనసభాధ్యక్షుడు. ఇండొనీసియా సమస్యా పరిశీలనకు మధ్యవర్తిత్వం చేయవలసిందని ఐక్యరాజ్య సమితి చేసిన విజ్ఞప్తిని డచ్చిప్రభుత్వం అంగీకరించడం అదృష్టమనే భావించవలసి వుంటుందని యీ సమస్య యిటు హాలెండుకు, అటు ఇండొనీసియాకు కూడా వినాశకరంగా పరిణమించిందని కూడా క్రానెన్‌బర్గ్ అన్నాడు.

హైదరాబాద్ ప్రభుత్వంలో నూతన మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 7: సంస్థాన ప్రభుత్వ ...

హాలెండుకు ఆయుధాల సప్లయి ఆగదట

... అమెరికాలో ఇండొనీసియా సమస్య విషయమున డచ్చివారిపట్ల ప్రతికూల భావం నమసిపోతున్నదనే అభిప్రాయాన్ని లేనకు అక్కడి పరిస్థితులు సూచించినివాడుట తోచింపు.

ఢిల్లీకి చౌదరి ఖాలీఖుజ్జమాన్

...

పిడుగుపాటువలన మరణం

... వెంటనే ఒక బాలిక మరణించ... ముగ్గురు అపాయ స్థితిలో నున్నారు.

తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం యీ నెల 10వ ... జరుగును.

హిందూ ముస్లిముల హృదయపరివర్తన

ఆచార్య వినోబాభావే ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 6: ఆచార్య వినోబా భావే, తాను ఇటీవల పర్యటించిన 25 సుదు పట్ల్యాల శాంతి సంఘాలను హైదరాబాదు, సికందరాబాదు నగరాల లోని హిందూ ముస్లిముల హృదయ పరివర్తనకోసమే ఏర్పాటు చేసినానని తాను శాంతిసంఘము చేర్పరచుటకోసమే ప్రత్యేకంగా హైదరాబాదుకు రాలేదని, 6 నెలలక్రిందట కంటె పరిస్థితులు బాగు పడిన వని తెలిసికొనే శాంతిసంఘమును స్థాపించితి ననీ, పైగా కొందరు ముస్లిము హిందువులు కూడా రనరు ప్రోత్సాహ మిచ్చిరనీ నేడిక్కడ ప్రకటించెను.

ఇండియా-నేపాల్ మధ్య దొంగవ్యాపారం

లక్నో, ఏప్రిల్ 6: నేపాలీ ప్రజల అధికముగ ... ఇండియా బిల్లులను ... నేపాల్‌లోనికి రహస్యంగా రవాణా చేయబడుచున్నందున ఇండియా-నేపాల్ సరిహద్దులో పోలీసు ... పత్తకపలు అరెస్టుచేయబడినట్లు తెలియు చున్నది.

భారతప్రభుత్వ సంస్థానశాఖకు స్వామి రామానందతీర్థ ఆక్షేపణ

శాంతిభద్రతల పునరుద్ధరణలో సంస్థాన కాంగ్రెస్ తోడ్పడలేదను ఆరోపణకు జవాబు

హైదరాబాద్, ఏప్రిల్ 7: హైదరాబాద్ సంస్థాన స్థితిగతుల విషయమై యిటీవల తాము ప్రచురించిన నివేదికలో, భారత ప్రభుత్వ సంస్థానశాఖవారు కొన్ని అభిప్రాయములను వెలిబుచ్చినందులకు, స్వామి రామానందతీర్థ, సంస్థాన శాఖవారికి తీవ్ర అధిక్షేపణ చెప్పారు.

"సంస్థాన రాజకీయ పక్షములలో, యే ఒకటీగూడా శాంతిభద్రతల పునరుద్ధరణ కార్యక్రమంలో, ప్రభుత్వమునకు అట్టె సహాయము చేయకపోవుట చాలా శోచనీయము" అని నివేదికలో సంస్థాన శాఖవారు తమ అభిప్రాయము తెలిపారు. ఈ అభిప్రాయం సరియైనది కాదనిన్నీ, దీనికి, హైదరాబాద్ స్థితిగతులకు పొలిక లేదనీ, సంస్థాన కాంగ్రెస్ వారు, శాంతి భద్రతల పునరుద్ధరణ కృషిలో సర్వదా ప్రభుత్వానికి ఎక్కువగా తోడ్పడినవని ... కాని ప్రభుత్వం అందు కనుకూలంగా కాంగ్రెస్‌వారలు, కమ్యూనిస్టు నిజాం తాలూకు అనుసరిస్తూన్నారనే అన్యాయమైన అభిప్రాయం యేర్పడవలసినదని కూడ అనుకొనుచున్నారు.

రోవెన్ హత్యకేసు

హైదరాబాదు, ఏప్రిల్ 7: రోవెన్ హత్యకు తోడ్పడినట్లు చెప్పబడుచున్న బ్రిగేడియర్ సయ్యద్ హబీబ్ అహమ్మదును విచారించుచున్న సైనికకోర్టు ఎదుట బీదర్ సివిల్ సర్జన్ ... సాక్ష్యమొసంగుచు యిట్లు చెప్పెను:—

"జనవరి 2 తేదీ ఉదయము యితరులతో కలిసి నేను వెళ్లినప్పుడు అస్తిపంజరము మాత్రమేగాక ఆ స్థలములో పడియున్న కొన్ని కాగితములుగూడ చూచితిమి. అచ్చట ఒక సైనికుడు ... భూమికలు తీసుకొని పోబడెను. చుట్టు ప్రక్కల ప్రదేశముకూడ నేను నిశ్చితముగా శోధించితిని. బీదర్ పట్టణమునకు దగ్గరగానున్న అలియాబాదు గ్రామ వారి ... జనునిమంచి మరణించిన యతని జైకీహత ... పుచ్చుకొన గల్గితిని.

ప్రతివాది న్యాయవాది అడ్డు ప్రశ్నలు వేయగా 'ఆ స్థలములోగాని, చుట్టుప్రక్కలగాని తనకు స్థానిక కరెన్సీ నోట్లుగాని, విదేశీయ నోట్లుగాని కనపడలేదని సాక్షి చెప్పెను. అస్తిపంజరమును, దానిపైనున్న వస్త్రపేలికలను చూచినప్పుడు అతని నేదో ఒక ఉద్దేశ్యముతో దోచిరను భావము తనకు కలగలేదని సాక్షి చెప్పెను.

తరువాత కోర్టువారు, బీదర్ పి. ఎస్. పి. కి అస్తిపంజరమున్న స్థలమును చూపించిన బీదర్ గ్రామస్థుని సిద్దప్పసాక్ష్యము పుచ్చుకొనిరి. బీదర్ పై విమానదాడిజరిగిన తరువాత తాను తిరిగివచ్చినప్పుడు తాను మామూలుగా తన బట్టలను ... తీసికొని వెళ్ళెనని, అచ్చట తనకు దుర్వాసన కొట్టెనని, కందకములో తనకు ఒక శవము కనబడెనని సిద్దప్ప చెప్పెను. శవము ఉబ్బియుండెనని, చేతులు, ముఖము ఎట్టివానుగా నుండెనని అతడనెను.

విచారణ ప్రారంభమున కోర్టువారు సివిల్, మిలిటరీ ఆసుపత్రి రిజిస్ట్రారు ... మెనన్ ఆసుపత్రి సెంట్రల్ ... మేజర్ నాయరు సాక్ష్యము పుచ్చుకొనిరి.

రోవెనును కాల్చివేయవలసినదని ఉత్తరువు గావించిన జమెదార్ మీర్జా అబ్దుల్ ఖాదిర్ డిసెంబరు 4 న ఆసుపత్రిలో చేర్చుకొనబడెనని, నడుమనడుమ కొన్ని నాగాలలో అతడు ఆసుపత్రిలో డిసెంబరు 28 వ తేదీవరకు వుండెనని మెనన్ గారు చెప్పిరి. డిసెంబరులో ఒకానొక రోజున లెఫ్టినెంటు కర్నల్ బెయిలీ ఆసుపత్రికి వచ్చి అఫీసుగదిలో జమేదారుతో మాట్లాడెనని వారు వెళ్లిపోయిన తరువాత ఆఫీసులో కాల్చివేయబడిన కాగితములు కనబడెనని అతను చెప్పెను.

రోవెను కొడుకులు ... సిపాయి సర్దార్ ఖాన్, ఇంకా యిద్దరుగూడ నేడు సాక్ష్య మిచ్చిరి.

అస్తిక్రయ విక్రయములపై ఆదాయపు పన్ను చెల్లింపు

బిల్లుకు భారత శాసనసభామోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7: అస్తిక్రయ విక్రయములు రిజిష్టరు చేయబడుటకు ముందు ఆదాయపు పన్ను చెల్లింపబడునట్లు చేయుటకు ఆర్థిక శాఖామంత్రి ప్రవేశపెట్టిన బిల్లును భారత శాసనసభ నేడు క్లాజువారీగా చర్చించెను.

ఈబిల్లు వలన ఒక్క ముస్లిములకే దెబ్బ తగులకుండా చూచుటకై, దానిని జేరే ప్రజలందరికీ విస్తరింపవలెనని మహమ్మద్ తహీర్ సవరణను ప్రతిపాదించెను.

... హాజ్రత్ మోహానీ, సయ్యద్ కరీముద్దీన్ ఈ సవరణను బలపరచిరి.

హుక్కుంసింగ్, పండిత్ ఠాకూర్‌దాస్ భార్గవా సవరణను ప్రతిఘటించుచు, ఈ బిల్లు ఒక్క ముస్లిములకే దెబ్బ కలిగించు ననుఆరోపణకు ఆధారములేదనిరి.

నజీరుద్దీన్ అహమ్మద్:— "బిల్లులోని ముఖ్య విచారణీయాంశము 2 వ క్లాజులోని పదములే. ఈ క్లాజును కొంచెము మార్చినచో ఎవరికీ అభ్యంతరాలు తావుండవు." ఆర్థికమంత్రి జాన్ మత్తాయిగారు సమాధానమిచ్చుచు, "ఆస్తిని అమ్ముకొని ఇండియాకు వెలుపల నివసింప గోరువారికి ఈ బిల్లువలన కొంచెము కష్టంకలుగునను మాట నిజమే. కాని ఇది ఒక్క ముస్లిములకే సంబంధించినది కాదు. బిల్లుయొక్క ముఖ్యోద్దేశ్యము ప్రభుత్వమునకు ఆదాయము నష్టము కాకుండా చేయుటయే. ఇప్పుడు సూచింపబడిన సవరణవలన బిల్లుయొక్క పరిమితి విస్తృతమై సెలక్టు కమిటీకి నివేదింపకముందున్న అసలు రూపమును ధరించును. బిల్లును అమలుచేయునప్పుడు చిక్కులను, అనవసరపు ఆందోళనను తగ్గించుటకై ప్రభుత్వము తన అధికారులకు కొన్ని ఆదేశములిచ్చును." అని వివరించెను.

పిమ్మట సవరణ వీగిపోయెను. ...

ప్యాసుపోర్టు చట్ట సవరణ బిల్లు

ఢిల్లీ, ఏప్రిల్ 7: నేడు ఇండియా పార్లమెంటులో భారత ఉప ప్రధాని సర్దారు పటేలు ... రెండు చట్టములను ప్రతిపాదించెను. 1920 నాటి ఇండియా ప్యాసుపోర్టుల ... సవరణ ...

... ఇంటి ... వర్తింపవలెనని యీ సవరణ చట్టము ప్రతిపాదింపబడెను.

విదేశీయము లెవరైనను భారతదేశములో ఉన్నయెడల ఆ ట్రీవారు తమ పేరులను రిజిస్టరుయందు నమోదు చేయించుకోవలెనని నిబంధించెడి 1939 సం॥ పు విదేశీయుల రిజిస్ట్రేషను శాసనము స్వదేశ సంస్థానములకు కూడా వర్తింపవలెనని కోరుచు సర్దారు పటేలు ఒక సవరణ చట్టమును ప్రతిపాదించెను. సర్దారు పటేలు ప్రతిపాదించిన రెండవబిల్లు యిది.

పాకిస్తానునుండి వచ్చే జనాగమన నిగ్రహ చట్టం

నేడు ఇండియా పార్లమెంటులో మోహనలాలు సక్సేనాగారు ప్రతిపాదించిన చట్టము చర్చింపబడినది. పాకిస్తానునుంచి ఇండియాలోనికి వచ్చెడి జనమును కట్టుబెట్టునట్టి నిబంధనలప్రకారం గానిగ్రహించవలెనని కోరుచు మోహనలాలు సక్సేనాగారు ఒక చట్టమును ప్రతిపాదించిరి.

ప్రస్తుతము ఒక ఆర్డినెన్సు ఇందుకొరకై గవర్నరు జనరలుచే జారీ చేయబడెను. కాని, యీ ఆర్డినెన్సు ... అమలులో గా దానిస్థానే ఒక చట్టము ఇండియా పార్లమెంటు కావించవలెను. కనుక యీ చట్టమును మోహనలాల్ సక్సేనాగారు ప్రతిపాదించుచున్నామని చెప్పిరి. పాకిస్తానులోని ముసల్మానులు విశేషంగా భారతదేశములోనికి ప్రవేశించుచున్నారు. కాని, జనాగమనమును నిగ్రహించుటకై ఒక చట్టము సాక్సేనాగారిచే ప్రతిపాదింపబడెను. ఈచట్టమును ప్రతిపాదించుచు సక్సేనాగారిట్లు చెప్పిరి. పాకిస్తానునుండియే విశేషంగా జనులు నిర్గమించి ఇండియాకు వచ్చుచున్నారు. కాని, భారతదేశంనుంచి పాకిస్తానులోనికి పోయే వారిసంఖ్య అత్యల్పము. పాకిస్తాన్ నుంచి విశేషంగా జనులు వచ్చుచుండిన యెడల, వారికందరికి జీవనోపాధులను ఇండియా ప్రభుత్వము చూపించి వారికి ఆవాసములను కల్పించవలసివచ్చును. కాని యీ కార్యభారము పెంచుకొనుట ఇండియా గవర్నమెంటుకు తగదు. అందువల్ల పాకిస్తాను జనాగమనాన్ని నిగ్రహించు చట్టము అత్యంతావశ్యకము.

చట్టమునకు ... అది సభలో ఆమోదించబడెను.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 8:

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి ఎక్స్ఛేంజి బొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 73-8-0 పైట్లా బంగారు తులం 111-0-0 మామూలుబంగారు 108-8-0 సీమవెండి తులం 100-8 (రెడీ) 176-0-0 వెండి తులం 1 కి 1-13-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 7:

మే 32.32/32.33 జూలై 31.49/31.49 అక్టోబర్ 28.92/28.93 డిసెంబరు 28.62/28.63 మార్చి 28.50/28.60 మే 28.25/నా. జూలై 27.29/నా.

మిడ్లింగ్	హాజరు	33.65
మే	(గరిష్ఠధర)	32.37
	(కనిష్ఠధర)	32.25

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం	జల	82 31
నిన్న		82 33
,, ముగింపు	జల	82 32
నిన్న		82.33

అమ్మకము

మేలిరకపు అగ్గిపెట్టెలు, తక్కువధరకు

20 గ్రోసుల కేసు ప్యాకింగు లాట్లలో తక్కువధరలకు దొరకును. మీకు కావలసిన వాటికై వెంటనే వ్రాయండి.

THE MATCH MARKETING Co
P. B. No. 12, Sivakasi, S. India.

టెండరు నోటీసు

నిడుబ్రోలు పంచాయతీ బోర్డు
గుంటూరు జిల్లా

ఈక్రింద పేర్కొనబడిన పనులకు టెండర్లు సీల్డు కవరులో ది 20-4-49 తేది సాయంకాలము 4 గంటలకు పంచాయతీబోర్డు ఆఫీసులో, తీసుకొనబడును. సదరు టెండర్లు 20-4-49 తేది సాయంకాలము 4-30 గంటలకు పరిష్కరించబడును. వివరములు ఆఫీసులో, పనికాలములందు తెలిసికొనవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు
(1) ఊర చెర్వుకు రివిట్‌మెంటు కట్టుట	రు 1550-0-0
డిపాజిటు	రు 50-0-0
(2) నాగుల చెర్వుకు రివిట్‌మెంటు కట్టుట	రు 2400-0-0
డిపాజిట్టు	రు 75-0-0

(సం) వాసిరెడ్డి రామయ్య,
కార్యనిర్వాహణాధికారి.

కంఠధ్వనిని స్పష్టముగాను ప్రతిధ్వనించునట్లుగాను ఉంచును

Allenburys

గొంతుక బ్రాసన్డు స్వీట్సు

ఇంగ్లండు ఎలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్ వారిచే ఇంగ్లండులో తయారు చేయబడినది.

కుష్టు * బొల్లి

... ఉచితం, ...

బాద్‌షాహి నస్యం

మద్రాసు సోలు ఏజంటులు: ... 2/3, బందర్ ... మద్రాసు

జిల్లా తాలూకా, పట్టణ కాంగ్రెసు ఎడ్‌హాక్ కమిటీల రద్దు!

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 7: జాతీయకాంగ్రెస్ నూతన నియమ నిబంధనావళి ననుసరించి, ప్రైమరి కాంగ్రెస్ పంచాయితీలను యేర్పాటుచేయుటకు నియోజకవర్గాలను నిర్ణయించుటకున్నూ, తాలూకా లేదాప్రైమరి పంచాయితీ అడ్‌హాక్ కమిటీల యేర్పాటుకు తగు సూచనలుచేయుటకున్నూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం మద్రాసులో క్రితం పర్యాయము సమావేశమైనప్పుడు జిల్లా అడ్‌హాక్ కమిటీలను నియమించినది. కాని యింతవరకు జరిగినపని చాలా అసంతృప్తికరముగా వుండుటచేత జిల్లా, తాలూకా, ... అడ్‌హాక్ కమిటీలన్ని రద్దుచేయబడినట్లు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఉత్తర్వు పంపినదని, కార్యదర్శి కందుల ... ప్రకటిస్తున్నారు.

"ఇకపోతే ప్రైమరి కాంగ్రెస్ పంచాయితీల అడ్‌హాక్ కమిటీలను మాత్రమే రాష్ట్ర కాంగ్రెస్ త్వరలోనే నియమించును. కాబట్టి ప్రైమరి పంచాయితీల సరిహద్దుల నిర్ణయం విషయమై, అడ్‌హాక్ కమిటీలలో ... సభ్యులుగా నియమించాలనే విషయమై తమ సూచనలను పంపవలసినదిగా జిల్లా, తాలూకా, పట్టణకాంగ్రెస్ సంఘములను రాష్ట్రకాంగ్రెస్ సంఘము కోరుచున్నది.

ప్రాథమిక సభ్యులచేర్పు పని ప్రారంభించుటకు ఇంకా ... కాబట్టి ఏప్రిల్ 20వ తేదీలోగా తమ సూచనలను పంపవలసినదని జిల్లా, తాలూకా, పట్టణకాంగ్రెస్ సంఘములకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ తేదీలోగా అందిన సూచనలను, 22వ బెజవాడలో సమావేశం కానున్న రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గము వాటిని చర్చించి నిర్ధారణచేయ వీలుంటుంది. ప్రైమరి పంచాయితీల హద్దుల మార్పువిషయంలో సంస్థలు తగు శ్రద్ధ చూపాలి.

1911 జనాభా లెక్కలనుబట్టి ప్రైమరీ పంచాయితీ 5 వేల జనాభా కలిగివుండాలి. ఒకటికన్నా యెక్కువ గ్రామాలను గ్రూపు చేయవలసివస్తే, జనాభా 10 వేలకు మించకూడదు. ... గ్రామములను, గ్రామకూటములను, పట్టణములను విభాగించ నవసరంలేదు. ఒక ప్రైమరి యూనిట్‌గా యేర్పాటు చేయవచ్చు. ప్రైమరీ పంచాయితీలో, వేయికి ఒక్క ప్రతినిధి వుండాలి. గ్రామాన్ని విభాగించుటకు ఒక గ్రామంలో ఒకభాగాన్ని లీసి మరో గ్రామమునకు ... మునిసిపల్ పంచాయితీ ... విషయంలో కూడా యిదే పద్ధతి అనుసరించాలి."

హైద్రాబాద్ తంతి తపాలా శాఖ

భారత యూనియన్ శాఖలో సమైక్యం చేయుటకు నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 7: హైదరాబాద్ తంతి తపాలా శాఖలను, భారత యూనియన్ తంతి తపాలా శాఖలతో, సమైక్యంచేయుటకు మిలిటరీ ప్రభుత్వం నిర్ణయించినట్లు రూఢిగా తెలుస్తున్నది. అయితే యీ నిర్ణయం ప్రస్తుతం అమలు జరగదు. సంస్థానాన్ని భారత యూనియనుతో సంఘటించు ... విషయమై ... ఒక నిర్ణయంచేయుటకు ... పరిమస్తు సమావేశపర్చబడిన అనంతరం, సంస్థాన తంతి, తపాలా శాఖలను, యూనియన్ తంతి తపాలా శాఖలతో సమైక్యపరచబడునని, ప్రభుత్వోద్యోగి ఒకడు ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పాడు.

నైజాం ... సంస్థానప్రభుత్వ స్వాధీనంచేయుటలోనూ, జాగీర్ల పరిపాలనను, సంస్థానప్రభుత్వాధీనం చేయాలని సంకల్పించుటలోనూ, హైదరాబాద్ ప్రభుత్వం, ... ముఖ్యమైన పని పూర్తిచేసిందని చెప్పవచ్చు.

ఈ సంస్కరణలను సాధించుటవల్ల, ... ప్రభుత్వం ... ఘనకార్యం చేయగల్గినదనుట నిస్సంశయము. ఇంత ముఖ్యమైన యింకే పనులను, హైదరాబాద్ ప్రభుత్వం ప్రస్తుతము సంకల్పించుచున్నట్లు రేపటి స్పష్టముగా తెలుస్తున్నది.

ఐక్యరాజ్యసమితిభగ్నమైందని అట్లాంటిక్ సమాఖ్యవ్యక్తపరిచింది

ద. ఆఫ్రికా ప్రధాని డా॥ డేనియల్ మలాన్ ప్రకటన

కేప్‌టౌన్, ఏప్రిల్ 6: "ఐక్యరాజ్య సమితి ... అట్లాంటిక్ ఒడంబడిక ..."

సిరియా అధ్యక్షుని రాజీనామా

...

బోనకల్లు సమీపంలో మోతుబరి రైతుహత్య: కమ్యూనిస్టుల ఘోరచర్య

ఖమ్మం మెట్టు, ఏప్రిల్ 7: బోనకల్ స్టేషను సమీపమందు ... గ్రామంలో మోతుబరిరైతు ... 40 మంది కమ్యూనిస్టులు ... వచ్చి నిన్నరాత్రి ... కాల్చిచంపారు. ... తీవ్రమైన గాయములు తగిలాయి. ఆసుపత్రిలో చేర్చారు కాని అతనిస్థితి ఆందోళనకరంగా వున్నది. ఈ కమ్యూనిస్టు ముఠా నాయకులు, ...

పాతేరు గ్రామంలో...

20 మంది సాయుధ కమ్యూనిస్టులు నిన్నరాత్రి, ... 15 మైళ్ళ దూరంలో ఉన్న ... గ్రామం ... స్థానిక కాంగ్రెస్‌వారిని ... విచారించారు. వారెవరూ అక్కడలేనందున ఏ విధమైన సంఘటన జరుగలేదు.

వరంగల్లులో మశూచికం

వరంగల్లు, ఏప్రిల్ 6: ఈ పట్నంలో యీ నెల ప్రారంభంనుండి నేటివరకు 150 మందికిపైగా మశూచికం తగిలి 60 మంది చనిపోయినారు. మరణించిన వారిలో 15 మంది పిల్లలున్నారు. ఈ పట్నానికి చుట్టుప్రక్కలగల గ్రామాల్లో కూడా వ్యాధి ప్రబలంగానున్నట్లు వార్తలు వచ్చినవి. ... గ్రామంలో మశూచికంవలన 21 మంది మరణించారు.

వరంగల్లు తాలూకా కాంగ్రెస్ కార్యనిర్వాహణకై ... పట్టణ కాంగ్రెసు కార్యనిర్వాహణకై ... నియమింపబడిరి.

... 30 ఏళ్ల ... ఒక సంఘం ఏర్పాటు చేయబడింది.

"దేశోద్ధరణకు, ఆత్మోద్ధరణకు తీవ్రముగా కృషి చేయండి"

బొంబాయి పౌరులకు రాష్ట్రపతి ఉద్బోధ

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

బొంబాయి, ఏప్రిల్ 7: నేడు, శ్రీరాముని జన్మదినమున కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు డా॥ పట్టాభి సీతారామయ్యగారు లోకమాన్య బాలగంగాధరతిలక్ శిలావిగ్రహము ప్రక్కను వేదికపై యధిష్ఠించి బొంబయి పౌరుల నుద్దేశించి మహోపన్యాసము గావించిరి. గాంధి జాతీయ స్మారకనిధికి ఉదారముగా ద్రవ్యము సమర్పింపవలెనని ప్రజాహిత జీవితములో నిష్కల్మష ప్రవర్తన కలిగియుండవలెనని, దేశోద్ధరణకు, ఆత్మోద్ధరణకు నిరంతరముగా తీవ్రకృషి గావించవలెనని రాష్ట్రపతి బొంబయి పౌరుల నుద్బోధించిరి. చౌపతి సైకతములలో బొంబయి మహాజనము నుద్దేశించి యుపన్యసించు భాగ్యము కలుగుటకిదియే ప్రథమమని రాష్ట్రపతి చెప్పుచు ఈ గౌరవము తనకు చాలా ఆలస్యముగా జరిగినను జాతీయ వారోత్సవములలో పాల్గొను అవకాశము తాను ఉపయోగించుకొనెననిరి. ...

మనకు నేర్పిన దిదియేననిరి. నిర్మాణమునకు ప్రాధాన్యము అనవసరమైనదాని నంతటిని నాశము చేయవలెనని మహాత్ముడు మనకు బోధించెనని ఆయనను మనము అనుసరించుటయే ప్రశస్తమార్గమని చెప్పిరి. మహాత్ముని బోధనలను వివరించి చెప్పిరి. మన స్వరాజ్యమునకు యివి పునాదులుగా నుండవలెనని, ఎన్నికల ప్రజాళికలో మనము ప్రజలకు తెలిపిన విధియేనని పట్టాభిగారు చెప్పుచు ఈ కార్యక్రమమును ఆచరణలో బెట్టుట కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వముల కర్తవ్యమనిరి.

అధికారమును స్వీకరించగానే మన ప్రభుత్వ మెదుర్కొనవలసిన బ్రహ్మాండమైన సమస్యలను డా॥ పట్టాభి వివరించి, సంస్థానముల విషయమై ప్రస్తావించిరి, కొంతమంది సంస్థానాధీశులు ముఖ్యముగా జాట్లు, సిక్కులు బ్రిటిష్‌వారు తొలగిపోగా నే ఢిల్లీ మీదికి వెళ్లి కొత్త రాజవంశముల నస్థాపించవచ్చునని తలచిరని ...

ప్రాణాపాయం తప్పిన పటేల్‌కు అభినందన

సభలో నెహ్రూ రజితపేటిక బహూకరణ

ఢిల్లీ, ఏప్రిల్ 7: సర్దారు పటేలు ఇటీవల విశాల రాజస్థాను కూటమును ఉపక్రమించుటకై విమానముమీద జయపూరునకు వెళ్లినప్పుడు త్రోవలో విమానయంత్రము చెడి అకస్మికముగా క్రిందకు దిగవలసి వచ్చెను. ఈ విమాన ప్రమాదమునుండి సర్దారు పటేలుగారు భగవత్కృపచేతను రక్షింపబడినందుకు సర్దారు పటేలును అభినందించుచు ఒక వెండి పేటికను నేడు బహుమానముగా నిచ్చెను. ఆ వెండి భరిణమీద సర్దారు పటేలు ప్రయాణం చేసిన విమానము యొక్క వెండి ప్రతిమ కలదు. ఇండియా పార్లమెంటు సభ్యులు నేడు సమావేశపరచిన యొక పార్టీ సమావేశములో యీ వెండి పేటిక సర్దారు పటేలుగారికి సమర్పింపబడెను. ఈ సమావేశము కవున్సిలు భవనపు వెలుపలి ఆవరణములో జరిగెను. వివిధదేశాల రాజకీయ రాయబారులు ఢిల్లీలో రేపు జరుగనున్న ...

ప్రపంచ ఆహారసమస్యా పరిష్కారము

ఇద్దరు బ్రిటిష్ ప్రవీణుల పరస్పర విరుద్ధాభిప్రాయములు

లండన్, ఏప్రిల్ 6: నానాటికి హెచ్చుచున్న జనాభాకు తగినంత ఆహారమును ప్రపంచము ఉత్పత్తిచేయగలుగునను దృఢ విశ్వాసమును సర్ జాన్ రసెల్ గారు వెలిబుచ్చుచున్నారు. ఈయన బ్రిటిష్ వ్యవసాయ సంఘాధ్యక్షుడు వ్యవసాయ విషయములలో ప్రావీణ్యముకల ప్రపంచమహాపురుషులలో నొకరు.

ప్రపంచములోనికెల్ల ఇండియా పాకిస్థాను, ఆహారసమస్యలు అత్యంత క్లిష్టమైన సమస్యలని సర్ జాన్ రసెలుగారు చెప్పు...

మెషినరి అమ్మకము

క్రొత్త క్రొత్త ప్రింటింగ్ మెషినులు

మార్కెటులో శ్రేష్ఠమైనవి. చౌక, ఇంకను ఇండస్ట్రియల్ మెషినరీ గూడ దొరకును. వివరములకు: Machines and Crafts Ltd., 4-C. Garstin Place, Calcutta 1.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd) guaranteed. Specific for CATARACT and all other eye-troubles. No risk, Thousands cured without operation. Safe sure world-wide reputed and tested' Success guaranteed, Particulars free Price Rs. 3. Postage As. 12 Please Correspond in English.

KAMALA WORKS (A. P.)
Panchpota, Bengal

రు. 300 బహుమతి

ఈ మహాకాళి యంత్రమును మీరు నమ్మకముతో ధరించిన యెడల మీకు తలచిన కార్యము సిద్ధించును. మీ విరోధులు లొంగి పోగలరు. మీరు కోరునవి మీకు లభించును. ఈ యంత్రమును మీవద్ద ఉంచుకొని ధ్యానముచేయునప్పుడు మహాకాళి ప్రత్యక్షమై మీ కోరికలను నెరవేర్చును. యంత్రము వెల రు. 1-4-0 ఒకేసారి 3 యంత్రములకు ఆర్డరు చేసిన రు. 3-2-0. వెంటనే ఫలితము ఇచ్చునది ఒకటి రు. 3-15-0 తపాల ఖర్చులు ప్రత్యేకము. శక్తిలేదని నిరూపించు వారికి రు. 300 బహుమతి.

THE BENGAL MESMERISM HOUSE
(2-A. P. M.)
HOSHIARPUR.

బట్టలు తెల్లగాను, ప్రకాశవంతముగాను ఉతుకబడియున్నవి...

...ఇందుకు సన్‌లైట్ సబ్బే కారణము!

SUNLIGHT SOAP

బాదకుండగనే బట్టలను తెల్లగా ఉతుకును

S. 108-193 TL

మరణావస్థలో నున్నవాని ప్రాణము కాపాడబడెను.

"మహాశక్తిదాత యొక్క అద్భుతములు, కాంగ్రెసు సిఫార్సులు."

"బాధితులెల్లరకు ఈ ఔషధమును సిఫార్సు చేయవలసినదిగా మా పాఠకుల నెల్లరను కోరుచున్నాము." కాంగ్రెస్, ఢిల్లీ.

గమనిక:-ఇచ్చట ప్రచురించబడిన యోగ్యతాపత్రముల అసలు ప్రతులను, షాజహాన్‌పూర్‌లోని మా ప్రధాన కార్యాలయములో ఎప్పుడైనను తనిఖీ చేసికొనవచ్చును.

వైద్యభూషణ పండిత ఠాకూర్‌దత్త శర్మ, హెచ్. హెచ్. బహవల్‌పూర్ నవాబుగారి మామగారైన ఖలీ ఫాహయత్ మహమద్‌ఖాగార్ల బహుప్రయత్నమువల్ల కాలాటి పర్వత శ్రేణికి చెందిన మహాత్మా రత్నగిరిగారి ఈ అమృత రసాయనము, మిక్కిలి ముసలియైన ఒక గొల్లవానికి యేరీతిగా పునర్యౌవనప్రాప్తికి కారణభూతమైనది పత్రికా పాఠకులకు సువిదితము.

మేమే కాకుండా, ఈ ఔషధమును తయారుచేసి వాడిన ఇతరులుగూడ జీవితాశ వదలిన రోగికి నిది యిచ్చినచో రెండు రోజులలో ఆరోగ్యబల సంపన్నుడు కాగలడని ఏకగ్రీవముగ నంగీకరించిన విషయము. ఒకవారం రోజులలో ముఖవికాసము గులాబిరంగు దాల్చును. 3 వారములలో దేహస్థితియంతయు ఆశ్చర్యకరమగు పరిణామమందును. ఒక మండలము తరువాత రోగి పూర్ణారోగ్యవంతుడగుటయే కాకుండ కొన్ని శేర్ల తూకముగూడ పెరుగగలడు. ఇది ...

నోవాస్కోటియానుండి కె. ఐ. కుమారన్‌గారు వ్రాయుచున్నారు. రంగూనులోని కె. కె. దత్తాగారు, చాలకాలముగా బాధించుచున్న మూలశంక వ్యాధిపోయి 8 పౌనుల తూకము పెరిగితిననియు, 10 ఏళ్ళకు పూర్వముకంటె యిప్పుడు తన యారోగ్యము చాల బాగున్నదనియు వ్రాసిరి. భోపాలులోని మెసర్సు రాబర్టు బాల్మికండ్, ఈ ఔషధము మృత్యువునోట నున్నవారిని బ్రతికించినదని వ్రాసిరి. గౌతానాలోని డాక్టర్ రామేశ్వర దయాళ్ వైద్యగారు, ఈ మందు ఎప్పుడూ వృథాకాలేదనియు, 380 మంది రోగులకు పనిచేసినదనియు చెప్పుచున్నారు.

బారిల్లీలోని ఆర్. ఎస్. గారు, దీనివల్ల అతి మూత్రవ్యాధి శాంతించినదనియు, తానిప్పుడు 20 ఏళ్ళ యువకునివలె నుంటిననియు నుడువుచున్నాడు. ఆఫ్రికాలోని ఆర్. ఎస్. నందర్‌గారు ప్రపంచకములో దీనికి సాటియైన మందే లేదనుచున్నారు. ...

1 తులము శుద్ధ పాదరసముతోను, 1½ మాష భీమసేని కర్పూర్‌తోను కలిపి నూరుము. నాలుగవసారి, ఒక తులము అచ్చమైన అమ్లసర్ గంధకము, 1½ మాషకపూర్ భీమసేని కలిపి పై రీతిగా చేయుము. ఆ తరువాత అపై ప్రతి ప్రక్రియ నాల్గు పర్యాయములుగా మొత్తము 16 పుటములు పెట్టుము. దీనికి తరువాత అంత తూకముగల ఎండిన "ఇంద్ర-దాదు"తో కలిపి, ఈ మొత్తమునంతను యినుపపెనముపై వేసి, పుటముపెట్టుము. ఆ తరువాత ఇంద్ర దాదు బూడిదనంతను ఊదివేసి, మిగిలిన దానిని చక్కని పొడిచేసి, దానిని 4 నెలలు భూమిలో పాతిపెట్టినచో అప్పుడు ఉపయోగయోగ్యమగు ఔషధముగా తయారు కాగలదు. ప్రొద్దున, సాయంత్రము. నల్లపోసు బట్టి ½ రతి, ¼ రతి చొప్పున 40 రోజులు సేవించినచో మీ మార్పుకు మీరే ఆశ్చర్యపడిపోతారు. ఇంకా ఇతర వివరాలు కావలసినచో 0-1-6 తపాలా [illegible] కవరును పంపవలెను. మీరు యీ ఔషధము స్వయముగ తయారుచేయజాలనిచో, 40 ... లకు సరిపోవు మందుకు, అనగా 80 మోతాదులకు వ్రాయవచ్చును. వెల రు. 7/- (పోస్టేజి, ప్యాకింగు ఖర్చులతో సహా). విదేశాలనుండి వచ్చే ఆర్డరులతో పాటు, 12 షిల్లింగులు, మనియార్డరు లేక పోస్టలు ఆర్డరుద్వారా పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd),
No. 407, Cawnpore (U. P.)
H. O. Shahjahanpur,

Our Agents:—

1 Mr Raghubir Singh, Sri Guru Nanak Aushadhalaya, Dashasmed Ghat, Benares City
2 Pt. Nathu Ram Sharma, Maharishi Ayurvedic Karyalaya, Khan Baoli, Delhi
3 Mr- Mr- C- J- Madapatt Roman Catholic Church, Pappinisseri, (P O), N Malabar (S I-
4 Nagpur R- Srinivasa Iyer, Sri Gopala Krishan Stores. 44, Mutt St- Kumbakonam

జగద్విఖ్యాతమైన ఈ ఔషధపు నకళ్ళను చూచి మోసపోకుడు.

వశీకరణ యంత్రాల నిషేధం

బొంబాయి ప్రభుత్వం ఆలోచించుచున్నట్లు ప్రకటన

ఆహార సమస్య

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.